https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 205 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | గురువారం, ఏప్రిల్ 02, 2026

## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు

ప్రధాని మోదీ

02





## మూడు రాజధానుల పేరుతో

# రాష్ట్రం విధ్వంసం

### నా జీవితంలో జగన్‌లాంటి మనిషిని చూడలే

### అమరావతి ఇక ప్రజారాజధాని.. ఇంచుకూడా కదలించలేరు

### వింజమూరు పర్యటనలో సీఎం చంద్రబాబు

**నెల్లూరు, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మిగతా 2లో..



## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

### రెండు కూటములను సాగనంపండి

### కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



**తిరువనంతపురం, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** కేరళంలోని కష్టజీవులు, నిజాయతీపరులైన ప్రజలను దశాబ్దాలుగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, యునైటెడ్ డెమోక్రటక్ ఫ్రంట్‌లు వంచిస్తున్నాయని, రెండు కూటమిల్లో ఎవరో ఒకరిని ఎంచుకోవడం కాకుండా రెండింటినీ ఇంటికి సాగనంపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరవూర్ నియోజకవర్గంలో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో..

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం..

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు



**ఒంటిమిట్ట, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మిగతా 2లో..

## దోచుకోవడానికే అమరావతి ప్లాన్

### అబద్ధాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం

### రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు

### కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం

### మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్



**అమరావతి, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి మిగతా 2లో..

## ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

### 16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు

### వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకు పడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు మిగతా 2లో..

## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

### సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్

### చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపీలు

### ఏకగ్రీవంగా ఆమోదించిన సభ

### వైకాపా సభ్యుల వాకౌట్



**న్యూఢిల్లీ, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం మిగతా 2లో..



## ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

### గత వైకాపా అరాచకంతో రాజధాని లేకుండా పాలన

### ఆనాటి రైతులకు తీవ్ర వేధింపులు..మహిళలపై దాడులు

### లోక్‌సభ చర్చలో ఎంపీ పురంధేశ్వరి

**న్యూఢిల్లీ, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని భాజపా ఎంపీ పురందేశ్వరి అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన పక్రియ అరాచకంగా జరిగిందన్నారు. ఆనాడు చర్చ లేకుండానే మిగతా 2లో..

## చేనేతలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీ అమలు

### చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు

### మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు

### ఏటా ప్రభుత్వం 150కోట్ల భారం

### వెల్లడించిన మంత్రి గొట్టిపాటి



**అమరావతి, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** ఇచ్చిన హామీ మేరకు చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్అన్నారు. ఈ పథకం ద్వారా ఏటా ప్రభుత్వం రూ.150కోట్లు పైనే భరిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ జగన్ నాశనం చేసిన విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో గాడిలో పెడుతున్నారని మంత్రి అన్నారు. 22 నెలలుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ట్రూడౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది మిగతా 2లో..

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

### 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ



**మాస్కో, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మిగతా 2లో..

## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

### అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్



**అమరావతి, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మొదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధప్రదేశ్- నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే మిగతా 2లో..

## చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

### ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు

### ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్



**అమరావతి, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం మిగతా 2లో..

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక


# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)
పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్ధాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారధి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు.



ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్-బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్-బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

## చేనేతలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీ అమలు

(మొదటిపేజీ తరువాయి)
అని చెప్పుకొచ్చారు. యువగళం పాదయాత్రలో చేనేతలకు నారా లోకేశ్ ఇచ్చిన హామీ నేటి నుంచి అమల్లోకి రానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా చేనేతలు పడుతున్న కష్టాలను చూసిన లోకేశ్ వారికి ఇచ్చిన హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి చేర్చిందని తెలిపారు. జగన్ చేసిన నష్టాలను సరిదిద్దుతూనే రైతులు, చేనేతలు, ఆక్వా, సలూన్‌లకు సబ్సిడీలు ఇస్తున్నామని అన్నారు. వినూత్న ఆలోచనలతో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజెన్ విధానాలతో విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకుంటున్నామని తెలిపారు. బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి.. చరిత్రలో లేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి పెంచామని మంత్రి రవికుమార్ తెలిపారు. ఓల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు పెద్దఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో విద్యుత్ సంస్కరణలు ఇంతటితో ఆగేవి కాదని.. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కల్పించేలా మార్పులు తీసుకొస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.ఇదిలావుంటే పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ ప్రారంభమయ్యే నాటికి మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లోవోల్టేజీ సమస్యలపై సీపీడీసీఎల్, నెడ్‌క్యాప్ అధికారులతో సమీక్షించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొనుగోలు వ్యయం తగ్గించుకోవడానికి పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచుకోవాలి. నియోజకవర్గానికి ఒక నమూనా సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. విద్యుత్ వినియోగదారుల సంతృప్తస్థాయిని 90 శాతానికి పెంచాలని ఆదేశించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా.. పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలని రవికుమార్ అన్నారు. 'ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలి. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం ఇవ్వాలి. వినియోగదారుల అనుమతితో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం..



(మొదటిపేజీ తరువాయి)
మంత్రోచ్చారణల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా సాగింది.

ఈ దివ్య కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. వేలాది మంది భక్తులు ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు తరలివచ్చారు. రామనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పండితులు సంప్రదాయబద్ధంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించి, భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ఈ కల్యాణ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది.

ఈ వేడుకలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో పాటు మనవడు నారా దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు.

## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

(మొదటిపేజీ తరువాయి)
చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధ్రప్రదేశ్



ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర-సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో ఢిల్లీకి మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఇవాళ రాత్రికి ఆయన దేశ రాజధానికి బయలుదేరనున్నారు. బిల్లుకు సహకరించిన ఎంపీలు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపనున్నారు. గురువారం నాడు రాజ్యసభలో బిల్లుపై చర్చ సమయంలో ఢిల్లీలోనే ఉండనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

(మొదటిపేజీ తరువాయి)
రాష్ట్ర విభజన చేశారు. పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపి బిల్లు పాస్ చేశారు. చట్టాన్ని గౌరవించి విభజనను ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత ఏపీకి రాజధాని అవసరం వచ్చింది. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పాలన ప్రారంభమైంది. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టింది. రాజధానికి 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడింది. త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిందని పురందేశ్వరి అన్నారు. వైసీపీ హయాంలో రాజధానిపై తీవ్ర అస్థిరత నెలకొందని.. రాజధానిపై గత ప్రభుత్వం



మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. అమరావతి తొలి ప్రజా రాజధానిగా గుర్తింపు తెచ్చుకుందని ఎంపీ తెలిపారు. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టిందని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు ఎంపీ. వైసీపీ వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడిందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో ఏపీలో అరాచక పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని వైసీపీ నాశనం చేసిందన్నారు. అమరావతి కోసం రాజధాని రైతులు 1600 రోజులకు పైగా ఉద్యమించారని తెలిపారు. రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెట్టిందని మండిపడ్డారు. ఆడవారని కూడా చూడకుండా నానా హింసలు పెట్టారని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరించలేదన్న కాంగ్రెస్ విమర్శలు సరికాదన్నారు. రాజధాని కోసం కేంద్ర ప్రభుత్వం హడ్కో నిధులు విడుదల చేసిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)
బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు



అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు

### ప్రధాని మోదీ

**అస్సాం, ఏప్రిల్01(ప్రజా ప్రతిభ):** అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ.. 'ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోదీ అస్సాంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.

'అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ప్రస్తుత సీఎం హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం చాలా అభివృద్ధి చెందింది. ఈసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. అలాగే కాంగ్రెస్ కూడా వరుసగా మూడోసారి ఓటమి చవిచూడాల్సి వస్తుంది. ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం భాజపా విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి ప్రధాని ప్రస్తావించారు. అస్సాంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలుచేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడతామన్నారు.

### తేయాకు తోటలో మోదీ సెల్ఫీ

అంతకుముందు దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు కూడా దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

(మొదటిపేజీ తరువాయి)
ఎల్డీఎఫ్, యూడీఎఫ్ జెండాలు, గుర్తులు వేరైనప్పటికీ వాటి ప్రవర్తన, క్యారెక్టర్ ఒకటేనని చెప్పారు. ఆలోచనా ధోరణి కూడా ఒకటేనన్నారు. సమాజాన్ని విడగొట్టడం, కేరళం ఆర్థిక వ్యవస్థను పతనం చేయడం కోసం పనిచేస్తుంటాయని విమర్శించారు. ఎల్డీఎఫ్ అంటే లూటీలు, విభజనలు, వైఫల్యం(లూట్, డివిజన్, ఫెయిల్యూర్) అని రాజ్‌నాథ్ నిర్వచించారు. యూడీఎఫ్‌ను నమ్మదగని, నిజాయతీలేని, మోసపూరితమైనది(అన్‌ట్రస్ట్‌వర్తీ, డిసానెస్టీ, ఫ్రాడ్)గా రాజ్‌నాథ్ అభివర్ణించారు. రెండిట్లోనూ 'ఎఫ్' అనేది కామన్ అనీ, 'ఫ్రంట్' అంటే కరప్షన్ అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఈ సారి కేరళం ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌కు గట్టి సవాల్ విసిరేందుకు ప్రచారం ముమ్మరం చేస్తోంది. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలో ఎల్డీఎఫ్ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పట్టుదలగా ఉంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పినరయి విజయన్ వైఫల్యాలను ఎండగడుతూ ఈ సారి 100 సీట్లలో తమ గెలుపు ఖాయమంటూ ప్రచారం సాగిస్తోంది. కాగా, బీజేపీ ఓట్ షేర్ కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగిందని, ఓటర్లు ఇప్పుడు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎన్డీయే అభ్యర్థి అనూప్ ఆంటోని తెలిపారు. కాగా, కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

(మొదటిపేజీ తరువాయి)
తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం



(మొదటిపేజీ తరువాయి)
మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్-26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

## చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)
కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ది పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మూడు రాజధానుల పేరుతో రాష్ట్రం విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)
మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# పంచాయతీల్లో 'ప్రత్యేక' పాలన..

- నేటితో ముగియనున్న పంచాయతీ పాలక మండలి పదవీకాలం
- రేపటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన ఆరంభం
- తమకు అనుకూలంగా ఉండే అధికారులను నియమించుకునేందుకు పైరవీలు
- ఎన్నికలు జరిగే వరకూ ప్రత్యేక అధికారుల పాలనే
- ఇఎపిఆర్ నుంచి పైస్థాయి మండలాధికారులకు బాధ్యతలు
- తుది ఓటరు జాబితాల ప్రదర్శన తర్వాతే ఎన్నికల ప్రకటన?









**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 1, ( ప్రజా ప్రతిభ ) :**

నంద్యాల జిల్లాలోని మండలంలో గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం రెండో నేటితో ముగియనుండడంతో దాని పాలన తీరు మార నుంది. సర్పంచులు, వార్డు సభ్యులతో కూడిన పాలకవర్గం రద్దు కావడంతో ఇక నుంచి గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధి కారులను నియమించి పాలన సాగించా అని ప్రభుత్వం నిర్ణయించింది. నంద్యాల జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 27 రెవెన్యూ మండలాలు 26 మండల పరిషత్‌లు, 5 మునిసిపాలిటీలు, 1 నగర పంచాయతీలు 454 గ్రామ పంచాయతీలు, 417 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో ఉండే అన్ని పంచాయతీ పాలక మండలి పదవీకాలం నేటితో పదవికాలం ముగియనున్న తరహాలో రేపటి నుంచి ప్రత్యేక అధికారులతో పంచాయతీల పాలనకు తెరతీసింది. పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ నిర్వహించనున్నట్లు, ఆలోగా అందుకు సంబంవించిన ప్రక్రియ పూర్తిచేయాలంటూ, ఆరు నెలల వ్యవధిలో స్థానిక ఎన్నికలను నిర్వహించనున్నట్టు ఈ నెల 13న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఆరు నెలల కాలంలో మునిసిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకోనున్నాయని పట్టణవాసులు భావిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మునిసిపాలిటీల్లో ఓటర్ల జాబితా రూపొందించే కార్యక్రమం తుది దశకు చేరింది.

**ప్రత్యేక పాలనలో అభివృద్ధి పడకే :**
**అనాధికార పాలనకు కూటమి నేతలు పోటీ**

పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పాలన మొదలైతే అభివృద్ధి పడదోసినట్లేనన్న విమర్శలను వెలువడుతున్నాయి. పాలకవర్గాలు ఉంటే గ్రామాల్లో జాగునీటితోపాటు ఏ సమస్య వచ్చినా ముందుగా సొమ్ములు ఖర్చుచేసి ప్రజలకు తీర్చడం జరుగుతోంది. తర్వాత తాపీగా బిల్లులు పెట్టుకుంటారు. ప్రత్యేక అధికారుల పాలనలో అటువంటి పరిస్థితి పరిస్థితి ఉండదు. ముందుగా సొమ్ములు ఖర్చుచేసే పరిస్థితి ఉండదు. దీంతో సమస్య పరిష్కారం కావడానికి రోజులు, వారాలు, నెలలు పట్టే సంస్థితి ఏర్పడనుంది. గ్రామానికి సంబంధించి ప్రభుత్వ కార్యక్రమం ఏదైనా జరిగితే ఏర్పాట్లకు సంబంధించి అన్ని ఖర్చులూ సర్పంచే వేసుకునేవారు. తర్వాత చిల్లులు పెట్టుకునీ తీసుకునేవారు. అధికారుల పాలనలో అటువంటి పరిస్థితి ఉండదు. అంతేకాకుండా ప్రజలు ఏదైనా సమస్య వస్తే అందుబాదులో ఉండే పంచాయతీ ప్రజాప్రతినిధులు కలిసి వివరిస్తాను వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులకు ఫోన్లు చేసే సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. ప్రజల సమస్యపై అధికారులను కలిసే అవకాశం చాలా తక్కువగా అంటుంది. సమావేశాలు, వీడియో కాన్నటిస్ట్ ల పేరుతో అప్పటికి అధికారులు అందుబాటులో ఉండడం లేదు. డ్రెయినేజీ, పారిశుధ్య సమస్య పరిష్కారం కోసం సైతం జిల్లా కేంద్రంలోని అధికారులు రావాల్సి వస్తోంది. ప్రత్యేక అధికారుల పాలనలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అనధికార పెత్తనం కోసం కూటమి నేతల్లో పోటీ..**

కూటమి నాయకులు కొంత మంది పంచాయతీపై అనధికార పెత్తనం చేసేందుకు పావులు కదుపుతు న్నారు. పంచాయతీ ప్రజా ప్రతినిధులుగా అత్యధిక మంది వైసిపి సానుభూతి పరులే ఉన్నారు. దీంతో ఇప్పటికే పంచాయతీలపై పెత్తనం చేసేందుకు కూటమి నేతలకు పెద్దగా అవకాశం రాలేదు. కొన్నిచోట్ల ప్రయత్నించడంతో ఘర్షణలు సైతం జరిగిన పరిస్థితి ఉంది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీని తమ గుప్పెట్లోకి తీసుకుని అధికారులతో కలిసి పెత్తనం చేయాలని గ్రామాల్లోని కూటమి నేతలు ఇప్పటికే ప్రణాళికలు రచించుకున్న పరిస్థితి కనిపిస్తోంది. కూటమి నేతల అండ ఉంటే ఆర్థికపరంగా ఇబ్బందుల ఉండవన్న అభిప్రాయంతో అధికారులు సైతం అందుకు సై అంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో టిడిపి, జనసేన నేతలు పంచాయతీపై పెత్తనం కోసం పోటీపడుతున్నట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలు ఎప్పటికి నిర్వహిస్తారో తెలియకపోవడంతో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా మారనుందన్న చర్చ జనాల్లో విమర్శలు వెలువడుతున్నాయి.

## వల్మీక వెంకన్న ఆలయంలో వార్షికోత్సవాలు ప్రారంభం



**గోకవరం ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ న్యూస్)**

మండలంలోని, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ప్రసిద్ధ వల్మీక వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమాలు బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు విష్వక్సేన పూజ, అంకురార్పణతో ప్రారంభమ య్యాయి. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు నేతృత్వంలో, శ్రీమన్నారా యాచార్యులు పరిరక్షణ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం స్వామి వారికి శత కలశాభిషేకం నిర్వహించనున్నారు. అర్చకులు జనార్ధనాచార్యులు, ఆదిత్యాచార్యులు, ఆలయ ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన అధ్యక్షులు జ్యోతుల నవీన్

**- శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నీడ కోల్పోయిన బాధితులకు త్వరతగతిన ఇంటి షెడ్ ఏర్పాటుకు శ్రీకారం**





**గోకవరం ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ న్యూస్)**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయిన గోకవరం మండలం రంప యర్రంపాలెం బాధితులను కాకినాడ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. బుధవారం నాడు గ్రామంలోని భవాని నగర్ శివారు లో కుంజాల రఘుపతి, కూతేటి దుర్గారావు కుటుంబాలను పరామర్శించి వారికి బాసటగా నిలిచారు. ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి సమయం పడుతున్నందున నివాసము ఉండుటకు తక్షణమే రేకు షెడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఒక షెడ్ నిర్మించడానికి బాధ్యతలను స్థానిక టిడిపి సీనియర్ నాయకులు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాముకు అప్పగించారు. మరొక షెడ్డు నిర్మాణాన్ని శ్రీ లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉంగరాల గణేష్ కు, మరి కొంతమంది దాతలకు అప్పజెప్పడం జరిగింది. అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో గ్రామంలోని కొంతమంది దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అగ్నిప్రమాదంలో కాలిపోయినటువంటి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, హాల్ టికెట్, వికలాంగురాలు ఈ యొక్క సదరన్ సర్టిఫికెట్లు త్వరగా అందజేయాలని స్థానిక తహశీల్దార్ రామకృష్ణకు ,ఎంపీడీవో గోవింద్ కు ఆదేశాలను ఇచ్చారు .అగ్ని బాధితులకు పార్టీ నాయకులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తదనంతరం రంప యర్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి ,పౌష్టికాహారం పై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్,ఉంగరాల గణేష్, సత్యం పెద్దబ్బులు,సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, తిరుమలాయపాలెం గ్రామ సర్పంచ్ పురంసెట్టి శివాజీ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు,తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి,మండిగ గంగాధర్, గళ్ళ రాము,పోసిన ప్రసాద్,ఆచంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో చూపు లేక కష్టాలు

**సర్పంచ్ పాంగిస్ సునీత**




**అల్లూరి జిల్లా దుంబ్రిగూడ , ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ)**

యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ ఆద్వర్యంలోని నిత్యావసర సరుకులు పంపీణీ కార్యక్రమం గసబ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాంగి. సునీత ద్వారా జరిగింది.గసబ పంచాయతీ మొర్రిగూడ గ్రామానికి చెందిన వంతాల. వినోద్ పుట్టుకతో రెండు కళ్ళు (కంటి చూపు)లేకపోవడంతో ఎటువంటి పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారింది. అలాగే తండ్రి లేకపోవడం మరింతగా కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు ప్రభుత్వం పెన్షన్ కూడా నిలిపి వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాళ్ళ కష్టాలు గుర్తించిన గసబ సర్పంచ్ యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ పౌండర్ నీలి. ఆదిత్య గారి దృష్టిలో తీసుకొని వెళ్లి సహాయం కోరడంతో బియ్యం, కంది పప్పు మరియు పది రకాలు నిత్యావసర సరుకులు పంపీణీ చేశారు.ఈ కార్యక్రమంలో గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, ట్రస్ట్ సభ్యులు జోష్ పీన్, డాక్టర్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## మందులు పనిచేయని దశలోనూ యశోద డీబీఎస్‌తో అద్భుత ఫలితాలు

**- పార్కిన్సన్ బాధితులకు యశోద హాస్పిటల్స్ పునర్జన్మ**
**- అధునాతన డీబీఎస్ సర్జరీతో కదలికల్లో కొత్త వేగం**




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ) :**

పార్కిన్సన్ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న న్యూరో-డిజెనరేటివ్ సమస్య అని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, పీడీఎండీఆర్సీ క్లినికల్ డైరెక్టర్ రాజేష్ అలుగోలు తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వ్యాధి తీవ్రతను వివరిస్తూ, దేశంలో ప్రతి లక్ష మందిలో సుమారు 42 నుంచి 60 మంది ఈ వ్యాధితో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా హుజూరాబాద్‌కు చెందిన అశోక్ రెడ్డి, కాజీపేటకు చెందిన సంగీత వంటి దీర్ఘకాలిక బాధితులకు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వీరు పూర్తి ఆరోగ్యంతో సాధారణ జీవనం గడుపుతున్నారని స్పష్టం చేశారు.బీపీ, షుగర్ మాదిరిగానే పార్కిన్సన్ జీవితాంతం ఉంటుందని, కాలక్రమేణా లక్షణాలు తీవ్రమవుతాయని వివరించారు. ప్రారంభంలో మందులతో ఉపశమనం లభించినప్పటికీ, కొన్నేళ్ల తర్వాత మందుల ప్రభావం తగ్గుతుందని, అటువంటి స్థితిలో యూఎస్-ఎఫ్‌డీఏ మరియు డీసీజీఐ ఆమోదించిన డీబీఎస్ చికిత్స ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. గత మూడు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న ఈ విధానంలో మెదడులోని నిర్దిష్ట భాగాల్లో ఎలక్ట్రోడ్లు అమర్చి, ఛాతీలోని చిన్న పరికరం ద్వారా వాటిని నియంత్రిస్తారు. హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ 2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక సాంకేతికతతో ఇటువంటి సంక్లిష్ట వ్యాధులకు సరసమైన ధరలోనే చికిత్స అందిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రతినిధులు సంతోష్ కుమార్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కొత్తవలస బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 1.( ప్రజా ప్రతిభ- ఎం రమణ )**

కొత్తవలస బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఓరుగంటి మురళీకృష్ణ మిగతా కార్యవర్గ సభ్యులు బుధవారం ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్.కోట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, మురళీకృష్ణ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మురళీకృష్ణకు అభినందనలు తెలియజేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో న్యాయవాదుల పాత్ర కీలకమని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తో పాటు కొత్తవలస ఏజీపీ ఎం వి ఎస్ గిరిబాబు , మాజీ ఏ జి పి గొడుగుల మహేంద్ర, న్యాయవాదులు గవర కృష్ణ, బోజంకి సన్యాసిరావు మిగతా న్యాయవాదులు ఉన్నారు.

## పార్టీలకతీతంగా పాల్గొనాలి

**- ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు ర్యాలీ విజయవంతం చేయాలి**



**అరకు లోయ, ఏప్రిల్ 01( ప్రజా ప్రతిభ ):**

ఆదివాసి సత్యగ్రహ యాత్ర ముగింపు ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసులకు అడుగడుగున అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. ఆదివాసులకు జరుగుతున్నటువంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ నెల 03-04-2026 శుక్రవారం రోజున పాడేరు మండల కేంద్రంలో, జరిగే షెడ్యూల్ ప్రాంత నియామక చట్టం కొరకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ చేపట్టిన "ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు భారీ ర్యాలీని" పార్టీల కతీతంగా విజయవంతం చేయాలని అన్నారు. కాబట్టి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు,వైస్ ఎంపీపీలు,జిల్లా, మండల మరియు గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సభ్యులు, కార్యకర్తలు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,వైసీపీ సీనియర్ నాయకులు తప్పనిసరిగా ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు ర్యాలీలో తప్పనిసరి స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts



# పేదల ముంగిటకే పెన్షన్ - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

**శృంగవరపుకోట, ఏప్రిల్ 1. (ప్రజా ప్రతిభ -ఎం. రమణ)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పేదల సేవలో ఎన్.టి.ఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గవ్యాప్తంగా పండుగలా సాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం కొత్తవలస మండలం మంగళపాలెం మరియు దేశపాత్రునిపాలెం గ్రామాల్లో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వయంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.గ్రామాల్లోని వీధి వీధిన తిరుగుతూ, వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి వారికి పెన్షన్ నగదును అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో పెన్షన్ కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఒకటో తేదీనే, వారి ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు.అవ్వతాతలు ఎమ్మెల్యేకు తమ కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీస్సులు అందజేశారు. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పి ఏ సి ఎస్ చైర్మన్ కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, మిడతన కాశి, జామి సూర్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు కర్రి చంద్ర శేఖర్, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, అప్పికొండ శ్రీను, ఏఎంసి డైరెక్టర్ గేదెల శ్రీనమ్మ, మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు, స్టేట్ అయ్యారక కన్వీనర్ బంగారు రమేష్, యూనిట్ ఇంచార్జ్ కోరుబిల్లి ఉపేంద్ర, పొలమరశెట్టి చిన్నప్ప, పొలమరశెట్టి జగ్గారావు, పొలమరశెట్టి కృష్ణ , పొలమరశెట్టి వెంకట రమణ, సరస నాని, మల్ల రాము, పొలమరశెట్టి మోహన్, ముమ్మన సూరిబాబు, గోరపల్లి రమణ, ఉగ్గిన రమణ, విరోతు అప్పారావు, ఒళ్ళేపు ఈశ్వరరావు , ఏడువక రమణ, నక్క అమ్మతల్లి నాయుడు,



జనసేన నాయకులు గోరపల్లి రవి, గోరపల్లి చినబాబు, స్థానిక నాయకులు, జనసేన, బిజెపి కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్నల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి





**శృంగవరపుకోట, ఏప్రిల్ 1. (ప్రజా ప్రతిభ -ఎం రమణ )**

వల్లంపూడి (వేపాడ): రాష్ట్రంలోని చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. బుధవారం వేపాడ మండలం వల్లంపూడి గ్రామంలో పర్యటించిన ఆమె, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల భర్తను కోల్పోయిన ఒక మహిళకు రూ. 4,000 స్పౌస్ పెన్షన్‌ను అందజేయడంతో పాటు, నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకంపై కార్మికులకు అవగాహన కల్పించారు. నాడు అన్న ఎన్టీఆర్ 'కూడు, గూడు, గుడ్డ' నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిస్తే , నేడు అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,000 చేనేత కుటుంబాలకు ఈ ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం కింద చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. దీనివల్ల మగ్గం నేసేవారికి ఏటా రూ. 8,640, మరమగ్గం నేతన్నలకు రూ. 21,600 మేర ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని, ప్రభుత్వంపై ఏడాదికి రూ. 150 కోట్ల భారం పడుతుందని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న చేనేత రంగానికి 2024లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటుతో మహర్దశ ప్రారంభమైందని ఆమె స్పష్టం చేశారు.నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విప్లవాత్మక చర్యలు తీసుకుంటోందని లలితకుమారి వెల్లడించారు. త్వరలోనే 'నేతన్న భరోసా' పథకం కింద రూ. 25,000 ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. చేనేతలకు త్రిఫ్ట్ కింద ప్రభుత్వ వాటాను 8 శాతం నుంచి 16 శాతానికి పెంచామని , ముడి సరుకులపై 15 శాతం నూలు సబ్సిడీతో పాటు పనిముట్ల కొనుగోలుకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. ఆప్కోలో డిజిటల్ సంస్కరణలు ప్రవేశపెట్టడం వల్ల అమ్మకాలు పెరిగాయని, ఇందుకుగాను ప్రతిష్టాత్మక స్కోచ్ (SKOCH) అవార్డు లభించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రజలందరూ వారానికి ఒకసారి చేనేత వస్త్రాలు ధరించి కళాకారులకు తోడ్పడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు, ఉపాధ్యక్షులు పోతల వెంకట రమణ, పార్లమెంట్ సెక్రటరీ గుమ్మడి భారతీ, పి ఏ సి స్ డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు, సేనాపతి గణేష్, వేచలపు జగ్గుబాబు, గోకెడ సత్యం, నీరుజోగి బంగారు నాయుడు, గోకెడ నాగ భూషణం, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చింతలపాలెం ప్రజల దశాబ్దాల కల సాకారం

**శృంగవరపుకోట,ఏప్రిల్ 1.( ప్రజా ప్రతిభ -ఎం. రమణ)**

విజయనగరం, విశాఖ జిల్లాల సరిహద్దు గ్రామాల అనుసంధానంరూ. 40 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లు ప్రారంభంఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి రెండు మండలాల ప్రజల కృతజ్ఞతలు, చిరకాల కోరిక తీర్చారంటూ ప్రశంసలునియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో సుమారు రూ.80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె ఘనంగా ప్రారంభించారు. సీసీ రోడ్లతో పాటు చింతలపాలెం నుంచి విశాఖ జిల్లాకు అనుసంధానమయ్యే ప్రాంతంలో బ్రిడ్జి, అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ముఖ్యంగా విశాఖ జిల్లాతో అనుసంధానమయ్యే ఎస్.కోట నియోజకవర్గంలోని చింతలపాలెం మరియు ముదపాక మధ్య వద్ద రూ.40 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి మరియు అప్రోచ్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చింతలపాలెం నుండి విశాఖ జిల్లా పెందుర్తి మండలంలోని బొడ్డునాయుడుపాలెం, ముదపాక, గోవిందపురం గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలనేది సుమారు 2000 మంది ప్రజల చిరకాల కోరిక అని, దానిని నేడు నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రెండు జిల్లాల మధ్య దశాబ్దాలుగా ఉన్న ప్రయాణ కష్టాలు తీరాయని ఆమె వెల్లడించారు.కూటమి ప్రభుత్వ పాలనలో చింతలపాలెం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, సర్పంచ్ మాకిన సీతారాం పాత్రుడు (నవీన్) ఆధ్వర్యంలో గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.3 కోట్లకు పైగా నిధులతో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే వివరించారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు రెండు మండలాల ప్రజలు ఎమ్మెల్యే లలితకుమారికి కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ , పిఎసిఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ,



ప్రధాన కార్యదర్శి కనకాల శివ, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, టీడీపీ సీనియర్ నాయకులు మాకెన గాంధీ, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గొంప పోతు నాయుడు, యూనిట్ ఇంచార్జ్ కోరుబిల్లి ఉపేంద్ర, చింతపాలెం వైస్ ప్రెసిడెంట్ మజ్జి కనకేశ్వరరావు, స్టేట్ నగరాల డైరెక్టర్ సేనల నానాజీ, యూనిట్ ఇంచార్జ్ పొట్నూరు అప్పలరాజు, వార్డు మెంబర్ యూనిట్ ఇంచార్జ్ అప్పికొండ శ్రీనివాసరావు, సరస నాని, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురిటినొప్పులతోనే మూడు కి.మీలు డోలీ ప్రయాణం

**ఆలూరి జిల్లా దుంబ్రిగూడ,ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ)**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మౌలిక సదుపాయాల లేమి మరోసారి బయటపడింది. దుంబ్రిగుడ మండలం, కొల్లాపుట్టు పంచాయితీ పరిధిలోని డొకిరిపాడు గ్రామానికి చెందిన పీవీటీజీ గిరిజన మహిళా పాంగి డొమినికి బుధవారం ఉదయం పురిటినొప్పులు వచ్చాయి. గ్రామానికి గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రహదారి నిర్మాణానికి 2.5 కోట్లు రూపాయలతో మంజూరై సగభాగం నిర్మాణ పనులు కూడా జరుగుతుండగా ఈలోపు ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నోసార్లు గ్రామస్తులు విన్నవించిన ఫలితం లేదు. రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో, తీవ్ర వేదనలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు మరియు బంధువులు సుమారు మూడు కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకెళ్లాల్సి వచ్చింది. అనంతరం అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆటో ద్వారా అరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొడ్లమామిడి, డొకిరిపాడు, నిట్టమామిడి గ్రామాలకు తక్షణమే రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గోవర్ధన్, గొల్లోరి నరసింగరావు, అప్పారావు, దయ, సింహాచలం తదితరులు డిమాండ్ చేశారు.-వంతాల గురు నాయుడు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, అరకు నియోజకవర్గం



# అయ్యప్ప స్వామి పీఠంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రత్యేక పూజలు



**శృంగవరపుకోట ఏప్రిల్ 1 (ప్రజా ప్రతిభ -ఎం. రమణ)**

కొత్తవలస: మండలంలోని నిమ్మలపాలెం జంక్షన్‌లో వెలసిన శ్రీ సాయి శ్రీ ధర్మశాస్త్ర పీఠంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అర్చకులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం అవతరించిన మణికంఠుని జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గొంప దుర్గా ఉమేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గొంప పోతు నాయుడు, గొంప పెదబాబు, గురు స్వామి ఇటికర్లపల్లి శ్రీను, భూమిరెడ్డి నాయుడు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట ,ఏప్రిల్ 1.(ప్రజాప్రతిభ - ఎం. రమణ)**

లక్కవరపుకోట: నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం లక్కవరపుకోటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా దర్బార్' మొత్తం 35 అర్జీలు అందాయని వెల్లడించారు. అందులో అత్యధికంగా పెన్షన్ల కోసం 22 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 2, ఎండోమెంట్ శాఖకు 4, ఎలక్ట్రికల్ 1, పంచాయతీరాజ్ 1 మరియు ఇతర సమస్యలపై 5 వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రాధాన్యతని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు పి4 సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న దేముడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, అదితి గజపతిరాజు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 1. (ప్రజాప్రతిభ -ఎం రమణ)**

కొత్తవలస, టీడీపీ సీనియర్ నాయకులు, విశాఖ పార్లమెంట్ రైతు అధ్యక్షులు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన శ్రీ తిక్కాన చిన్న దేముడు కుటుంబ సభ్యులను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు బుధవారం పరామర్శించారు. కొత్తవలస మండలం అప్పన్నపాలెంలోని చిన్న దేముడు స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యేలు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. చిన్న దేముడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆయన అందించిన సేవలు, కార్యకర్తలకు ఆయన అండగా నిలిచిన తీరు మరువలేనిదని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. పార్టీ ఎప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ , పి ఏ సి ఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ , కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిక్కాన పైడిరాజు, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, మాజీ ఎంపీటీసీ సలాది భీమయ్య, తిక్కాన చంద్ర, తిక్కాన ఆది విష్ణు, పంచదార్ల శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన అరకు సీఐ ఎల్ హిమగిరి.ఎస్.ఐ ఎల్. సురేష్





**డుంబ్రిగూడ న్యూస్ : అరకు లోయ, ఏప్రిల్ 01( ప్రజా ప్రతిభ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ, అమిత్ బర్దల్ ఆదేశాల మేరకు అరకు సర్కిల్ పరిధిగల డుంబ్రిగూడ మండలం సొవ్వ పంచాయితీ బిట్రగండ మారుమూల గ్రామంలో అరకు సీఐ ఎల్ హిమగిరి డుంబ్రిగూడ ఎస్ఐ ఎల్. సురేష్ మరియు డాగ్ స్కాడ్ పోలీస్ సిబ్బందితో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కార్డెన్ సెర్చ్ అనంతరం గ్రామ ప్రజలతో సిఐ మాట్లాడుతూమహిళల భద్రత పై మహిళలకు అవగాహన కల్పిస్తూ,గంజాయి నేరాలు నివారణ, రోడ్డు ప్రమాదాలు నివారణ, ఆన్లైన్ మోసాలు మరియు నాటు సారా పై అవగాహన కనిపిస్తూ ప్రతి ఒక్క యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గంజాయి సాగు చేయడం, రవాణా చేయడం,చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది కావున ఎవరు కూడా గంజాయి మరియు నాటసార కు దూరంగా ఉండాలని అలాగే ఆన్లైన్ లో పంపిస్తున్న లింకులకు డబ్బుకు ఆశపడి ఎలాంటి సమాధానాలు ఇచ్చి మోసానికి పాల్పడవద్దని మరియు రోడ్డు ప్రమాదల నివారణ పై యువత కు అవగాహన కల్పిస్తూ ఎవరైనా రోడ్లపై వాహనాలతో వేగంగా వాహనాలు నడపడం హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఉన్నట్లయితే వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరిస్తూ అక్కడ వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు యువతి యువకులు మహిళలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆర్థిక భరోసా పెన్షన్లు పంపిణీ

**- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**





**హుకుంపేట, న్యూస్ : అరకు లోయ, ఏప్రిల్ 01( ప్రజా ప్రతిభ ):**

అరకు నియోజకవర్గంలోని హుకుంపేట మండలం ములియపుట్ పంచాయతీ పరిధిలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్ స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్ధవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వృద్ధులకు రూ 4,000, వికలాంగులకు రూ 6,000, ఒంటరి మహిళలకు రూ 4,000, వితంతువులకు రూ 4,000, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ 10,000, ప్యారాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ 15,000 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మళ్లీ పుంజుకుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి--ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడగా వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యానప్రకాశ్, డైరెక్టర్ కొర్ర వాసుదేవ, దారేలా సర్పంచ్ పాండురంగస్వామి, మాజీ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, టీడీపీ నాయకులు శంకరరావు, మురళి, మల్లేష్, అనంతగిరి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి, లక్ష్మీ లావణ్య**

**అరకులోయ, ఏప్రిల్, 01 ( ప్రజా ప్రతిభ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అరకు కార్యాలయం పరిధిలో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త మరియు అంగన్వాడి ఆయ పోస్టులు ఖాళీలను మరియు పీఎం జన్మన్ స్కీమ్ నందు మంజూరైన అంగన్వాడి కార్యకర్త మరియు ఆయ పోస్టులు ను భర్తీ చేయుట కొరకు ఈ దిగువ తెలిపిన విధంగా ప్రకటించబడిందని సిడిపిఓ లక్ష్మీ లావణ్య తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల కాళీ వివరములు అరుకు నియోజకవర్గం అరకు వేలి మండలం అరకు ప్రాజెక్ట్ పరిధిలో అరకు వెల్లి మండలం చంపి పంచాయతీ, 1. డెర్ని( అంగన్వాడీ కార్యకర్త,) 2. చిన్నలబుడు పంచాయితీ, దొర వలస ( అంగన్వాడి హెల్పర్) 3. పెదలబుడు పంచాయతీ, నువ్వు గూడ, ( అంగన్వాడి హెల్పర్) 4. సుంకరమెట్ట పంచాయతీ, గేటు వలస ( అంగన్వాడి హెల్పర్ )5. పద్మాపురం పంచాయతీ, ప్రధానిపుట్ ( అంగన్వాడి హెల్పర్)6. మాడగడ పంచాయతీ, హట్రగుడా ( అంగన్వాడి హెల్పర్ )7. మాడగడ పంచాయతీ, బెంజిపూర్( అంగన్వాడి హెల్పర్)8. ఇరుగై పంచాయతీ, గాతపాడు, ( అంగన్వాడి హెల్పర్)9. పద్మాపురం పంచాయతీ, పద్మపురం 2( అంగన్వాడి హెల్పర్ )10. గన్నెల పంచాయతీ, తడక, ( అంగన్వాడి హెల్పర్ ). పీఎం జన్మన్ స్కీం నందు



మంజూరైన ఆయా పోస్టులు వివరాలు అరకువెల్లి మండలం సిరిగం పంచాయతీ, సంధి వలస ( అంగన్వాడి హెల్పర్) లోతేరు పంచాయతీ, తొరడంవలస ( అంగన్వాడి హెల్పర్). కావున ప్రధానంగా స్థానిక స్థిర నివాసము కలిగి మరియు ఈ దిగువన అర్హత కలిగిన వివాహిత స్త్రీ అభ్యర్థినిల నుండి సదరు పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తులు ఆవనించడం అయింది. మినీ అంగన్వాడి కార్యకర్త అంగన్వాడి ఆయా పోస్టుల కొరకు కావలసిన అర్హతలు. అభ్యర్థి పదవ తరగతి తప్పనిసరిగా పాసై ఉండవలెను. పదవ తరగతి పాసైన విద్యార్థినులు లేనిచో అనుసరించి తుదిపరి ఎక్కువ పాసైన అభ్యర్థిని యొక్క దరఖాస్తు ని మాత్రమే పరిశీలించబడును. తేదీ, 01-07-2026 నియామక సంవత్సరము నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండవలెను. ఎస్సీ, ఎస్టీలను కేటాయించిన అంగన్వాడి కేంద్రంలో 21 సంవత్సరముల నిండిన అభ్యర్థినిలు లభ్యం కానప్పుడు మాత్రమే 18 సంవత్సరములు నిండిన అభ్యర్థినుల దరఖాస్తులను పరిసరించబడును. కావున పైన ఉదాహరించిన అర్హతలు మరియు ప్రాధ్యానతలు కలిగిన స్త్రీ అభ్యర్థులు సదరు దరఖాస్తులు తేదీ,01-04-2026నుండి 15-04-2026 సాయంత్రం 5 గంటల లోగా శిశువు అభివృద్ధి పథకము అధికారి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అరకు కార్యాలయమునకు నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని అందజేయవలెను. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడును. అభ్యర్థిని లు వారి పూర్తి వరములతో దరఖాస్తు చేయవలెను. దరఖాస్తు తో పాటు వారి యొక్క కులము, నివాసము, విద్యార్హత మొదలగు ధ్రువపత్రాలను నకలు గెజిటెడ్ అధికారి చే ఎటెక్టసన్ చేయించి జత పరచవలెను. నిర్ధారించిన అర్హతలు మరియు ప్రాధాన్యములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రములు జతపరచబడవని దరఖాస్తుల అర్హత కొరకు పరిశీలించబడవు. అర్హత పొందిన అభ్యర్థులను మౌనిక పరీక్ష తేదీ మరియు స్థలము తర్వాత తెలియజేయబడును. అర్హత కలిగిన అభ్యర్థునిలు నిద్దరించిన తేదీలలో హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ మౌలిక పరీక్ష నిర్వహించి అర్హులైన అభ్యర్థులను నిర్దేశించిన పార మీటర్స్ ప్రకారం పారదర్శకముగా ఎంపిక చేయమని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

## ఆదివాసీ ఐదో షెడ్యూల్ భూభాగంలో చట్టాలను

# కాలరాస్తూ ఐటీడీఏ టెండర్లు వేయడం రాజ్యాంగ విరుద్ధం

**- అరకువేలి, కొత్తవలస కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఎకో-కాటేజీల టెండర్లను తక్షణమే రద్దు చేయాలి**

**ఆదివాసీ గిరిజన సంఘం**




**అరకులోయ, ఏప్రిల్ 01( ప్రజా ప్రతిభ ):**

అరకువేలి మండలం కొత్తవలస గ్రామంలో అత్యంత విలువైన 2.5 ఎకరాల గిరిజన భూమిని "కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ మరియు ఎకో-కాటేజీల" పేరుతో ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి ఐటీడీఏ పాడేరు జారీ చేసిన టెండర్ (ఆర్ ఎఫ్ పి ) నోటిఫికేషన్‌ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.అరకువేలి గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో తీసుకునే ఇటువంటి చర్య వల్ల ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీ స్వయంపాలన హక్కులను మరియు సుప్రీంకోర్టు తీర్పులను బేఖాతరు చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో భూమిపై పూర్తి హక్కులు గిరిజనులకే ఉంటాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక 'సమత' తీర్పు ప్రకారం.. షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూమిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు లేదా కంపెనీలకు లీజుకు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. కేవలం గిరిజనులకు లేదా గిరిజన సహకార సంఘాలకు మాత్రమే ఇటువంటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత అప్పగించాలి. ప్రైవేట్ ఏజెన్సీల కోసం టెండర్లు పిలవడం ముమ్మాటికీ చట్టవిరుద్ధం మాని అన్నారు.

పెసా (పెసా ) చట్టం ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా, భూముల కేటాయింపులు చేసినా స్థానిక గ్రామసభల తీర్మానం తప్పనిసరి. చొంపి, కొత్తవలస గిరిజనుల అభిప్రాయం తీసుకోకుండా, గ్రామసభల అనుమతి లేకుండా ఏకపక్షంగా టెండర్లు ఎలా నిర్వహిస్తారాని ప్రశ్నించారు. కాఫీ సాగు ఆదివాసుల జీవనాధారం. కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పేరుతో ఆదివాసీ ప్రాంత సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం వల్ల స్థానిక గిరిజనులు కేవలం కూలీలుగా మిగిలిపోతారు. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ లీజుకు ఇవ్వడం అంటే అది గిరిజన భూములపై ప్రైవేట్ వ్యక్తుల ఆధిపత్యాన్ని శాశ్వతం చేయడమేనానీ విమర్శించారు. ఎకో-కాటేజీల పేరుతో 2.5 ఎకరాల్లో రిసార్టులు నిర్మించడం వల్ల అరకు ప్రాంత పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. పర్యావరణ హితమైన నిర్మాణాలు అని చెబుతున్నా, పర్యాటకం పేరుతో ప్రైవేట్ కంపెనీలు ఆదివాసీ సంస్కృతిని, అడవిని ధ్వంసం చేసే ప్రమాదం ఉందాని తెలిపారు.ఫిబ్రవరి 23, 2026న జారీ చేసిన అరకు కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ టెండర్ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలాని,ఆదివాసీ ప్రాంతాల్లోని పర్యాటక ప్రాజెక్టులను ప్రైవేట్ ఏజెన్సీలకు కాకుండా, స్థానిక గిరిజన యువతతో కూడిన సహకార సంఘాలకు లేదా గిరిజన కార్పొరేషన్లకు మాత్రమే అప్పగించాలని ప్రభుత్వం చట్టాలను గౌరవించకుండా ప్రైవేట్ కంపెనీలకు భూములు కట్టబెట్టాలని చూస్తే, ఆదివాసులకు ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతమన్నారు. ఐటీడీఏ కేవలం గిరిజన సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప, కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్‌గా వ్యవహరించకూడదని ఆదివాసీ గిరిజన సంఘం హెచ్చరిస్తోంది. ఈ టెండర్ల ప్రక్రియను నిలిపివేయకపోతే అల్లూరి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ మండల అధ్యక్షులు జి. చినబాబు కార్యదర్శి జి. బుజ్జిబాబు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలి

**- గిరిజన సంఘం మండల అధ్యక్షులు సివేరి కొండలరావు డిమాండ్**



**అనంతగిరి, న్యూస్: అరకు లోయ, ఏప్రిల్ 01,( ప్రజా ప్రతిభ):**

అనంతగిరి మండలం వేంగడ పంచాయతీ పరిధి డొంకపుట్టు గ్రామంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు సివేరి కొండలరావు పర్యటన చేసి ఉపాధి కూలీల్లు పని ప్రదేశం లో వెళ్లి సందర్శించారు. ఉపాధి కుళ్ళిలతో సమస్యలు అడిగి తెలుసు కొనరు. ఉపాధి కూల్లీలు సమస్యలు చెబుతూ మా గ్రామాలో ఉపాధి కుళ్ళిలకు. ఈరోజు నుండి పన్నులు ప్రారంభం చేశారు. కానీ మా కుళ్ళిలకు. పెస్ హాజరు. ఒక్కరికి ఒక్క గంట చెప్పు పడుతుంది. మా అందరికి పెస్ హాజరు వేసుకొని పని చెయ్యాలంటే. ఒక్క రోజు పడుతుంది. కావున ఇది సాధ్యం కాదని కూల్లీలు కొండలరావు కోరారు. కొండలరావు మాట్లాడుతూ.కుట్టమి నాయకులు కుటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్థానిక ఎంపీడీఓ ఏ పి ఓ. స్పందించి. పత పద్ధతిలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కొండలరావు కోరారు. కావున మా వేంగడ పంచాయతీ 16 గ్రామాలకు 1156 మంది కూల్లీలు ఉన్నారు.కుళ్ళిలకు హాజరు పడటం లేదు పంచాయతీ మొత్తం ఒక 25 మందికి హాజరు పడింది.పంచాయతీ మొత్తం ఉపాధి కుళ్ళిలకు. హాజరు పడక తీవ్రంగా బాధపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే జ్యోక్యం చెసుకొని ప్రతి ఉపాధి కుళ్ళిలకు పని కల్పించాలని కొండలరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూల్లీలు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో నిర్మాణ పనులు ప్రారంభం

**- ఎంపీటీసీ వెంకటరమణ**





**రం పచోడవరం డివిజన్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 01**

పోలవరం జిల్లా బొడ్డగండి గ్రామపంచాయతీ లో గల సింధువాడ గ్రామానికి చెందిన వంతల పరశురాం కి చెందిన వ్యవసాయ భూమిలో సుమారు తొమ్మిది లక్షల రూపాయల నిధులతో మినీ పేర్కులేషన్ ట్యాన్క్ నిర్మాణ పనులకు స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ గ్రామ ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు, ఈ పని ద్వారా సింధువాడ, గంగవాడ, శాంతినగర్, డొంకరాయి గ్రామాల ఉపాధి కూలీలకు లబ్ధి చేకూరుతుంది, ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన చట్టం ద్వారా నామకరణ చేసిన వి బి జి రామ్ జి (గత మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం) పథకం ద్వారా మంజూరు అయిన ఈ పని ద్వారా ఈ నాలుగు గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుందని, ఇది సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు మరింత మేలు జరిగే విధంగా పథకంలో మార్పులు చేశారు తప్పా ప్రతిపక్ష పార్టీలు చెబుతున్నట్టు పేద ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగదని అన్నారు, అసత్యాలు ప్రచారం చేస్తూ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గపు చర్య అని , ఈ పథకం ద్వారా లబ్ది పొందే ప్రతి కుటుంబం ఈ అసత్య ప్రచారాన్ని త్రిప్పి కొట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో పేసా కమిటీ ఉపాదక్షుడు కిముడు సోమనాథ్, వి యస్ యస్ చైర్మన్ పంగి రాజు, గ్రామ పెద్దలు కొర్రా రాజారావు, వంతల సోను, ఫీల్డ్ అసిస్టెంట్ దామోదర్, మెట్లు పంగి లైకాన్,పంగి గెన్ను, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్

**- మొదటి బహుమతిగా రూ.12,000 ప్రకటింపు**

**- వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షుడు పుట్టంగి .రాంప్రసాద్,**

**- వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వాంగి .నరసింగరావు**

**- వైఎస్ఆర్సిపి నాయకులు వంతల. గురు నాయుడు :**





ఆలూరి జిల్లా/ దుంబ్రిగూడ, ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ)

సంప్రదాయమైన పెద్దవేట పండుగ సందర్భంగా సొవ్వ పంచాయితీ యూత్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.సొవ్వ పంచాయితీ యూత్ ఉ మేనేజ్మెంట్ అధ్యక్షుడు కిముదు గాసిరాం, గుంటా సాంబ, నాగేశ్వరరావు, శ్రీధర్, గబ్బర్ సింగ్, కృష్ణకాంత్, భీమరాజు పిలుపు మేరకు నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో దుంబ్రిగుడ మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పొట్టంగి రాంప్రసాద్, మాజీ ఎంపిటిసి గుంటా దేవిడ్ రాజు, సూపర్ ఎంపిపి బాకా సింహాచలం, నాయకులు పాంగి నరసింగరావు, వంతాల గురు నాయుడు, తిరుమలరావు, పొండొయి బొందు, పడనాయిక్ రెల్లీ టీడీపీ నాయకులు పాంగి చిరంజీవి, కమలాకర్, మోహన్ దాస్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు యువతలో మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. యువతకు తమ నుంచి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.మొదటి బహుమతిగా రూ.12,000/- అందజేస్తామని క్రికెట్ టోర్ని మేనేజ్మెంట్ సభ్యులు గుంటా సాంబ, శ్రీధర్ ప్రకటించారు.

**అనంతరం క్రికెట్ టోర్నమెంట్కు మద్దతుగా:**

పొట్టంగి రాంప్రసాద్ -రూ.2,500/-గుంటా దేవిడ్ రాజు - రూ.2,016/-పాంగి నరసింగరావు - రూ.1,000/-పాంగి చిరంజీవి -- రూ.1,500/-కమలాకర్ -- రూ.2,000/-మోహన్ దాస్ - రూ.2,000/-ప్రోత్సాహకంగా అందించారు.అలాగే ఫైనల్ బహుమతిని ఎంపిపి బాకా ఈశ్వరి సింహాచలం అందజేస్తున్నట్లు సూపర్ ఎంపిపి బాకా సింహాచలం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య నాయకులు పొట్టంగి రాంప్రసాద్, పాంగి నరసింగరావు, వంతాల గురు నాయుడు, బాకా భాగ్యరావు, కినుబుడి రఘునాథ్, పట్నాయక్ రామారావు, మండి వాసు, కుల్దోర్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ గుంటా దేవిడ్ రాజుతో పాటు పంచాయితీ టీడీపీ నాయకులు పాంగి చిరంజీవి, పాంగి మోహన్ దాస్, కమలాకర్ కూడా హాజరయ్యారు.

## సీనియర్ జర్నలిస్ట్పై దాడి చేసిన చౌదిరి బాబ్జి పై చర్యలు తీసుకోవాలి

**- దళిత, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు**

**- గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రమణ మూర్తి, పాడి చిరంజీవి**



అనంతగిరి, ఏప్రిల్ 01( ప్రజా ప్రతిభ):

అధికార అహంకారంతో సీనియర్ జర్నలిస్ట్ అయిన డోలా శంకర్రావు పై దాడి చేసిన టిడిపి నాయకుడు చౌదరి బాబ్జి పై చర్యలు తీసుకోవాలని దళిత, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రమణ మూర్తి, పాడి చిరంజీవి ప్రకటనలో ఖండించారు. ఇది అధికార ఆహాశీకారంతో మరోసారి బయటపడిన ఘటనగా సీనియర్ జర్నలిస్ట్పై జరిగిన దాడి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. పార్వతీపురం ప్రజా సంఘాల కార్యాలయం లో మాట్లాడుతూ టిడిపి నాయకుడు చౌదరి బాబ్జి, సీనియర్ జర్నలిస్ట్ డోల శంకరరావుపై నడిరోడ్డుపై దాడికి పాల్పడిన ఘటన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని అన్నారు. వివరాల్లోకి వెళితే, శ్రీకాకుళం మాధవ్ మోటార్స్ వద్ద కారు అడ్డం తీయమని కోరిన నేపథ్యంలో ఆగ్రహానికి లోనైన చౌదరి బాబ్జి, జర్నలిస్ట్ డోల శంకరరావుపై ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలోనే చేయి చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనను సిపిఐ ఎంఎల్ రెస్టార్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం అలాగే పత్రిక జర్నలిస్ట్ సంఘాలు ఐక్యంగా ఖండించాలని మనవి చేశారు. ఇదిలా ఉండగా, "జర్నలిస్ట్ అయితే నాకేంటి... నన్ను ఎవరు ఏమి చేయలేరు" అంటూ చౌదరి బాబ్జి మాట్లాడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలు జర్నలిస్ట్ వర్గాల్లో మరింత ఆగ్రహాన్ని రగిలించాయి. శ్రీకాకుళం జిల్లా జర్నలిస్టుల ఐక్యవేదిక ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ, చౌదరి బాబ్జిపై తక్షణమే కేసు నమోదు చేసి, బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేసింది. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక చౌదరి బాబ్జి కుటుంబంపై ఇప్పటికే పలు వివాదాలు, సెటిల్మెంట్ ఆరోపణలు ఉన్నాయని, అధికార అండదండలతో ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని జర్నలిస్ట్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యక్తులపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోకపోతే పార్టీకే నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. జర్నలిస్ట్పై జరిగిన ఈ దాడి ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు పరిస్థితి తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయని, పేర్కొన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సంబందిత మంత్రులకు న్యాయం కోసం లేఖలు రాయడానికి సిద్ధమవుతున్నామన్నారు.

## పంచాయతీలకు ప్రత్యేకాధికారులు

**- నేటితో ముగియనున్న**

**పాలకవర్గాల పదవీ కాలం స్పెషల్ ఆఫీసర్ల పీఠం**

**- మండలస్థాయి గెజిటెడ్ ఆఫీసర్లకు బాధ్యతలు**

అనంతగిరి,న్యూస్ :అరకులోయ,ఏప్రిల్ 1 (ప్రజాప్రతిభ ):



గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం నేటితో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ అధికారులను ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరిగే వరకు పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళతాయి అనే విషయం విధితమే ఆ సమయం రానే వచ్చింది . ఈ మేరకు అనంతగిరి మండలంలోని 24 పంచాయితీలను ఏడు క్లస్టర్లకు విభజిస్తూ స్పెషల్ ఆఫీసర్లను నియమించింది పంచాయతీరాజ్ శాఖ. మండలంలోని మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో ఏడు క్లస్టర్లుగా విభజిస్తూ స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. బీంపోలు గరుగుబిల్లి,గుమ్మకోట, రొంపల్లి పంచాయతీలకు వీరభద్ర చారి అనంతగిరి మండల తహసిల్దార్, అనంతగిరి కాశీపట్నం కొత్తూరు, ఎగువ శోభ పంచాయతీలకు కె ప్రభాకర్ రావు అనంతగిరి మండలం ప్రస్తుత ఎంపీడీవో,బొర్ర కోనాపురం,టోకూరు పంచాయితీలకు పి నరసింగరావు ఈవో పి ఆర్ డి డిప్యూటీ ఎంపీడీఓ. జీనపాడు కివర్ల, పెద్దకోట,పినకోట పంచాయతీలకు విద్యాశాఖ అధికారి. గుమ్మ, లంగుపర్తి, పెద్దబిడ్డ పంచాయతీలకు బీబీ నాగేశ్వరరావు ఎంఈఓ 2. చిలకలగడ్డ, కొండిబ, ఎన్ ఆర్ పురం పంచాయతీలకు ఎన్ సుగుణ సిడిపిఓ అనంతగిరి. పైనంపాడు, వాలసి, వేంగడ పంచాయితీలకు జి రంగారావు మండల వ్యవసాయ అధికారి నియమించినట్టు తెలుస్తుంది. అన్ని పంచాయతీలలోని మండల స్థాయి గెజిటెడ్ ఆఫీసర్లను నియమించారు.గజిటెడ్ హోదా కలిగిన అధికారులను గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియ మించాలని పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తుంది.పంచాయతీల పాలకవర్గాలకు ఎన్నికలు జరిగే వరకు, లేదా ఆరు నెలలపాటు (ఏది ముందు అయితే అది వర్తిస్తుంది) ప్రత్యేక అధికారుల పాలన వుంటుంది. ఇకపైన ఆరు నెలలు పాటు ప్రతి పంచాయతీ మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాలు సమస్యలు ఎటువంటి సమస్యలు పంచాయితీలో దాఖలు చేసిన స్పెషల్ అధికారుల సంతకాలతో ఆధారపడుతుంది.

## విశాఖలో ట్రాఫిక్ నియంత్రణకు వేగ నిర్ధారణ లేజర్ పరికరాలు,అతివేగంపై కఠిన చర్యలు




విశాఖ బ్యూరో సత్య , ఏప్రిల్ 1( ప్రజా ప్రతిభ ):

నగర ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నగర పోలీసు కమిషనర్ ట్రాఫిక్ విభాగానికి మూడు వేగ నిర్ధారణ లేజర్ పరికరాలను అందజేశారు. ఈ ఆధునిక పరికరాల సహాయంతో అతివేగం, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం, వెనుక కూర్చున్న ప్రయాణికుడు హెల్మెట్ ధరించకపోవడం, వ్యతిరేక దిశలో ప్రయాణించడం వంటి ప్రధాన ట్రాఫిక్ ఉల్లంఘనలను సులభంగా గుర్తించి సంబంధిత వాహనదారులపై మోటారు వాహన చట్టం ప్రకారం రూ.1000 నుండి రూ.1500 వరకు జరిమానాలు విధించడంతో పాటు డ్రైవింగ్ అనుమతిపత్రం రద్దుకు ప్రాంతీయ రవాణా అధికారికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. తరచుగా నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై భారతీయ న్యాయ సంహిత ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. నగరంలోని ప్రధాన రహదారులైన జాతీయ రహదారి-16, బీచ్ రోడ్, బీఆర్టీఎస్ రహదారులు, పోర్టు రహదారి వంటి మార్గాల్లో గంటకు 40 నుండి 70 కిలోమీటర్ల వరకు గరిష్ట వేగ పరిమితులు అమలులో ఉన్నాయని వెల్లడించారు. అన్ని రహదారులపై వేగ పరిమితి సూచిక బోర్డులు ఏర్పాటు చేయబడినందున వాహనదారులు వాటిని గమనించి తమ వాహన వేగాన్ని నియంత్రించుకోవాలని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా చూసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు అని అదనపు ఉప పోలీసు కమిషనర్ (ట్రాఫిక్), విశాఖపట్నం నగరం తెలిపారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- సిడిపిఓ ఎన్ సుగుణ.**

అనంతగిరి, న్యూస్ :అరకులోయ,ఏప్రిల్ 1 (ప్రజాప్రతిభ ):



ఇంటి గ్రేటెడ్ చిల్డ్రన్ డెవలప్మెంట్ సర్వీసెస్(ఐసీడీఎస్) ఆధ్వర్యంలో అనంతగిరి మండలం అంగన్వాడి కాళీ ఉన్న సెంటర్లకు అంగన్వాడి కార్యకర్త,హెల్పర్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల అయిందని అనంతగిరి మండలం ఐసిడిఎస్ సిడిపిఓ నీలం సుగుణ బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. గుమ్మ కోట పంచాయితీలో అంగన్వాడీ కార్యకర్త, అలాగే మిగిలిన టోకూరు, ఎగువశోభ, అనంతగిరి, కోనాపురం, కొండిబ, చిలకలగడ్డ, గరుగుబిల్లి,బీంపోలు,కాశీపట్ లంగుపర్తి, గుమ్మ,కివర్ల,పినకోట, పెద్దకోట, జీనబాడు,ఎన్ ఆర్ పురం పంచాయతీలలో హెల్పర్లు నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు, స్థానిక మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ అభ్యర్థులు కనీస విద్యార్హతలు 10వ తరగతి ఉత్తీర్ణ) కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈనెల 1.07.2026 నియామక సంవత్సరం నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, ఈ పోస్టులకు ఎస్టీలకు కేటాయించిన అంగన్వాడీ కేంద్రాలలో 21 సంవత్సరములు నిండని అభ్యర్థులు లేనప్పుడు మాత్రమే 18 సంవత్సరములు నిండిన అభ్యర్థులు దరఖాస్తులను పరిశీలించబడునని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీస్ (సీడీపీఓ)కు నేరుగా గాని రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని ఈనెల 1 నుండి 15 సాయంత్రం 5.00 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు .దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వివాహితులు అయ్యి ఉండాలి, ఆ గ్రామానికి సంబంధిచిన కోడలు అయి వుండాలని తెలిపారు. ఖాళీలు, అర్హతలు దరఖాస్తు విధానం గురించి పూర్తి వివరాలకు మహిళాశిశు అభివృద్ధి శాఖ అధికారి ఆఫీసులో సంప్రదించాలని కోరారు. అర్హులైన అభ్యర్థులు అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకు ని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పిఓ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వం మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అనంతగిరి మండల సిడిపిఓ నీలం సుగుణ కోరారు.

## చేగొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



పోలవరం ప్రతినిధి,ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ) :

పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం వార్డు నెంబర్ 1లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు పెన్షన్లు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల జీవనోపాధి మెరుగుపడేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తమకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా లభిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను

**- కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**

**- జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకారం**

విశాఖ బ్యూరో సత్య, ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ):



విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్గా ఎం. అభిషిక్త్ కిశోర్ బుధవారం మధ్యాహ్నం తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించి విలేకరులతో మాట్లాడారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కంకణబద్ధుడినై పనిచేస్తానని, ప్రతి ప్రభుత్వ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానన్నారు. విశాఖపట్నం రాష్ట్రానికే కాకుండా దేశానికి కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొంటూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానన్నారు. ఐటీ, పరిశ్రమలు, డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలను సందర్శించి స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తానని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం, పోర్టు ఆధారిత అభివృద్ధి, పరిశ్రమల విస్తరణతో విశాఖకు కొత్త దిశ ఏర్పడు తుందని అభిప్రాయపడి, ఈ అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని జిల్లాను రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా తీర్చిదిద్దుతానన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పారదర్శకంగా, సమర్థంగా పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని, ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తాను నెల్లూరు జిల్లాకు చెందినవాడినని, తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులని తెలిపిన ఆయన తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సబ్ కలెక్టర్గా, ఐటీడీఏ పీవోగా, మున్సిపల్ కమిషనర్గా, జాయింట్ కలెక్టర్గా సేవలందించడంతో పాటు అన్నమయ్య జిల్లా కలెక్టర్గా, ఫైనాన్స్, కమర్షియల్ టాక్స్, ఇండస్ట్రీస్ విభాగాల్లో పనిచేసినట్లు వివరించారు. విశాఖ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని, ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ తదితర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ....

వరరామచంద్రపురం, ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ ):



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి సూచనలతో వి ఆర్ పురం మండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చిన వితంతువు పెన్షన్ అంబేద్కర్ కాలనీలో దారా కుమారి కి ఎంపీడీఓ ఇమ్మానియేల్ , మండల టీడీపీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, జనసేన అధ్యక్షులు మూలకాల సాయి కృష్ణ, సచివాలయం వెల్ఫేర్ అధికారి, కూటమి నాయకులు చేతుల మీదగా 4000 రూపాయలు ఆమెకు అందించడం జరిగింది. అలాగే విఆర్ పురం మండలంలో ఉన్న తుమ్మిలేరు పంచాయతీ పోచవరం గ్రామంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు చేతుల మీదగా పెన్షన్ అందజేయడం జరిగింది. అలాగే రేఖపల్లి పంచాయతీ శుద్ధగుడెం,ఉమ్మడివరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్ వాణిజ్యవిభాగా అధ్యక్షులు బిరక సూర్యప్రకాష్ పంచాయతీ అధ్యక్షులు సోడి. వెంకటరమణమూర్తి సచివాలయం సిబ్బంది మల్లం వెంకటేశ్వర్లు అగ్రికల్చర్ విహెచ్ఓ పీసం నాగరాజు పెన్షన్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పెంచిన పెన్షన్లను నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,స్థానిక నాయకులు పాల్గొన్నారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు

- 60 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలింపు ప్రయత్నం
- మినీ వ్యాన్ స్వాధీనం, ముగ్గురు నిందితులు గుర్తింపు
- పోలీసుల అప్రమత్తతతో నేరం బయటపడింది





**జీలుగుమిల్లి,ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ) :**

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటనను జీలుగుమిల్లి పోలీసులు వెలికితీశారు. సివిల్‌డిటి సిబ్బందికి అందిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఈ అక్రమ రవాణా బయటపడింది. అనుమానాస్పదంగా వెళ్తున్న ఏపీ 39 టియు 2959 నెంబర్ గల మినీ వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడింది.పరిశీలనలో భాగంగా వాహనంలో మొత్తం 60 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఒక్కో బస్తా 50 కేజీల చొప్పున ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ బియ్యాన్ని కామేపాలెం గ్రామం నుండి కోయిలగూడెంలోని పౌల్ట్రీ ఫారంకు తరలిస్తున్నట్లు సమాచారం.స్వాధీనం చేసుకున్న బియ్యం, వాహనాన్ని జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకులను అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు.

## అమరావతి బిల్లుపై విమర్శలు అనవసరం

- బాలరాజు

- లోక్‌సభలో అమరావతి బిల్లుకు ఆమోదం నేపథ్యంలో స్పందన
- అసెంబ్లీలో చర్చించకుండా బయట ఆరోపణలు చేయడం సరైంది కాదని వ్యాఖ్య
- రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే రాజకీయాలు వద్దని సూచన

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ) :**

లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతిపై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ అంశంపై రాజకీయ ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని అన్నారు.అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజల్లో అనుమానాలు రేకెత్తించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సిందిగా సూచించారు. అసెంబ్లీకి హాజరు కాకుండా బయట ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధమని, ఇది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.



ప్రజల సమస్యలపై చర్చించాల్సిన వేదిక అసెంబ్లీనేనని స్పష్టం చేశారు.

రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదనను తీసుకురావడం పరస్పర విరుద్ధమని విమర్శించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని వ్యాఖ్యానించారు. నాయకత్వంలో స్పష్టత లేకుండా మాట్లాడడం వల్ల ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే రాజకీయాలను ప్రజలు గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

## ఇంటింటికీ పింఛన్లు.. పేదల ముఖాల్లో చిరునవ్వులు

- "ఎన్టీఆర్ భరోసా"తో అండగా ప్రభుత్వం
- మళ్ళా సురేంద్ర చేతుల మీదుగా పంపిణీ
- లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరిన ఆర్థిక సహాయం
- పారదర్శకతపై నమ్మకం



**అనకాపల్లి (జీవిఎంసి-81), ఏప్రిల్ 1 (ప్రజా ప్రతిభ):**

"ఎన్టీఆర్ భరోసా పేదల సేవలో" కార్యక్రమం భాగంగా అనకాపల్లి పట్టణం 81వ డివిజన్‌లో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 81వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్, ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా మళ్ళా సురేంద్ర మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే వృద్ధులు, దివ్యాంగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఈ ఆర్థిక భరోసాపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాడి వాసు, వానపల్లి కోటేశ్వరావు, కర్రి శంకర్, సన్యాసిరావు, ఎండపల్లి శేఖర్, అనకాపల్లి రాము సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి



**మాడుగుల,ఏప్రిల్ 1 ప్రజా ప్రతిభ:**

ప్రభుత్వ బడి... మనందరి బడి... మన బడి పిలుస్తోంది... చదువుకుందా రండి అంటూ మాడుగుల మండలంలో ఓమ్మలి జగన్నాధపురం ఉపాధ్యాయులు బుధవారం ఉదయం పిలుపునిచ్చారు. స్కూల్ కమిటీ చైర్మన్ సకలా గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గురునాధ రావు, ఉషా టీచర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు రుచికరమైన భోజనం. బాలికల సంరక్షణ, వ్యాయామం,యూనిఫాం, బూట్లు మొదలుకొని అన్ని రకాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిందని మీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ రాష్ట్ర యాత్రలో భాగంగా నక్కపల్లి, అడ్డరోడ్డులలో ఘన స్వాగతం



**నక్కపల్లి, ఏప్రిల్ 1, ( ప్రజా ప్రతిభ ):**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ రాష్ట్ర యాత్రలో భాగంగా బుధవారం నక్కపల్లి, అడ్డరోడ్ యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డి.వి. సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శ్రీహరి రావు హాజరై ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ రంగాల ప్రాధాన్యత, కార్మికుల బాధ్యతలపై విస్తృతంగా ప్రసంగించారు.సభలో మాట్లాడుతూ నాయకులు, ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వృత్తులలో ఉన్న వారు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవల విలువను అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యూనియన్ సమిష్టిగా ఐక్యంగా ఉంటేనే కార్మికుల బలం పెరుగుతుందని, హక్కుల సాధనకు ఇదే మార్గమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిటీ సభ్యులు కొలనాటి సాయి, నక్కపల్లి మండల అధ్యక్షులు తుమ్మల శ్యామ్ కిషోర్, రాష్ట్ర సభ్యులు తుని చిన్నా, అడ్డరోడ్ యూసప్, క్యాషియర్ వీరేంద్ర, ఈగల శ్రీను తదితరులు పాల్గొన్నారు. యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుర్రాజుపేటలో మహనీయుల విగ్రహాల నిర్మాణానికి కరపత్రం విడుదల





**నక్కపల్లి, ఏప్రిల్ 1, (ప్రజా ప్రతిభ) :**

ఎస్ రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గ గీత కార్మికుల యాత శెట్టిబలిజ కమిటీ విజ్ఞప్తి మేరకు కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న, కీ.శే. దొమ్మేటి వెంకటరెడ్డి పూర్తి స్థాయి విగ్రహాలు భవన నిర్మాణానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం విడుదల చేశారు.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రెండు విగ్రహాలను అందించేందుకు ముందుకు రావడంతో, ఆయన కార్యాలయంలో నిర్మాణ కరపత్రాన్ని అందజేశారు. జాతి రత్నాలుగా పేరుగాంచిన ఈ ఇద్దరు మహనీయుల జయంతి వేడుకలను కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం విదితమే. మార్చి 23న విశాఖలో జరిగిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జీవో తీసుకురావడంలో క్షేత్రస్థాయిలో కృషి చేసిన కుడిపూడి సత్తిబాబు ను గీత కార్మికులు హృదయపూర్వకంగా అభినందించారు.త్వరలో గుర్రాజుపేటలో నియోజకవర్గ శాసన సభ్యురాలు , రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత షెడ్యూల్‌ను తీసుకుని రెండు విగ్రహాల ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరపత్రం విడుదల కార్యక్రమంలో నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దమ్ము అప్పారావు, టేకుమూడి గణేష్, గుత్తుల పణి, రాష్ట్ర యాత కమిటీ సభ్యుడు గుత్తుర్తి పాండురంగ, గీత కార్మికుల కమిటీ సభ్యులు దుంగా అప్పలరాజు, మండల మత్స్యకార ప్రతినిధి కోడా లోవరాజు, యాదవ్ సంఘ ప్రతినిధి మామిడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంట పెద్ద కొడుకులా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ





**నక్కపల్లి, ఏప్రిల్ 1, (ప్రజా ప్రతిభ) :**

మండలంలో గోడిచర్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ హోమ్ విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేయడంతో పాటు, భగభగ మండే ఎండలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలందరికీ మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ చేతుల మీదుగా కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. పేదల సేవలో ఇంటికి పెద్ద కొడుకులా నిలుస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ నల్లల నారాయణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వారాగాంధీ, గ్రామ శాఖ టిడిపి ఉపాధ్యక్షులు మొల్లి నాగరాజు, కక్కల అప్పారావు, నెట్ల గోవిందు, మొల్లి శ్రీను, ఉప్పాడ బాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నక్కపల్లి జడ్పీ హైస్కూల్‌లో హోం మంత్రి అనిత ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో కలిసి భోజనం చేసి..

ఆహార నాణ్యతను పరిశీలించిన మంత్రి



**నక్కపల్లి, ఏప్రిల్ 1, (ప్రజా ప్రతిభ) :**

నక్కపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆమె స్వయంగా పరిశీలన చేపట్టారు.ముఖ్యంగా మధ్యాహ్న భోజన వంటశాలను సందర్శించిన మంత్రి, ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారికి అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరో తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థికి స్వయంగా ప్లేట్లో అన్నం కలిపి, గుడ్డు వలిచి అందించారు.భోజన సమయంలోనే పాఠశాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. విద్యార్థులు భోజనం చేసే ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని సూచించిన మంత్రి అనిత, పాఠశాలల్లో శుభ్రత, క్రమశిక్షణ, నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు గిరిజాల లక్ష్మణరావు, నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, స్కూల్ సిబ్బంది పోలీస్ అధికారులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో హోం మంత్రి అనిత పర్యటన..

- ప్రజలతో మమేకమైన మంత్రి
- ఇంటింటికీ పింఛన్లు పంపిణీ..
  నేతన్నలకు భరోసా కల్పించిన మంత్రి
- చేనేత కార్మికురాలితో కలిసి మగ్గం నేసి
  చీర కొనుగోలు చేసిన మంత్రి "అనితమ్మ"





**నక్కపల్లి, ఏప్రిల్ 1, (ప్రజా ప్రతిభ) :**

పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం విస్తృతంగా పర్యటించారు. నక్కపల్లి చేరుకున్న మంత్రికి స్థానిక మహిళలు పూలమాలలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి అనిత నక్కపల్లిలో ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు సకాలంలో అందుతున్నాయా అని ఆరా తీశారు. మంత్రి తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 'నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు' పేరిట ముద్రించిన కరపత్రాలను మంత్రి స్వయంగా ప్రజలకు పంపిణీ చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీని వల్ల కార్మికులపై కరెంట్ బిల్లుల భారం తగ్గి వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి వివరించారు. నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వారి అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.నక్కపల్లిలో చేనేత కార్మికులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక చేనేత కార్మికురాలితో కలిసి మగ్గంపై కూర్చొని స్వయంగా నేత నేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఆ కార్మికురాలు నేసిన చీరను మంత్రి కొనుగోలు చేసి ఆమెను ప్రోత్సహించారు. మంత్రి చొరవతో చేనేత కార్మికుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.అనంతరం మంత్రి అప్పల పాయకరావుపేట గ్రామంలో పర్యటించారు. అక్కడ కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా బోదుగలం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారులకు గృహాల తాళాలను అందజేశారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, తోపాటు తదితర ముఖ్య నాయకులు తదితరు అధికారులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జానకయ్య పేటలో భూమి పూజతో కరువు పనులకు శ్రీకారం

- కూటమి నాయకుల సమక్షంలో ప్రారంభం



**నక్కపల్లి, ఏప్రిల్ 1, (ప్రజా ప్రతిభ) :**

మండలంలో జానకయ్య పేట గ్రామంలో బుధవారం ఉపాధి పనుల కొత్త సంవత్సరం సందర్భంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ అనంతరం గ్రామంలో కరువు పనులను అధికారికంగా ప్రారంభించారు.కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహం చూపారు. కరువు పనుల ప్రారంభోత్సవంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, బిజెపి నాయకులు ఈగల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కురుందాసు నానాజీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, కరువు నివారణ చర్యలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. కరువు పనుల ద్వారా స్థానిక కార్మికులకు ఉపాధి లభించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.భూమి పూజ అనంతరం ప్రారంభించిన పనులను పరిశీలించిన నాయకులు, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహన తనిఖీల్లో ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- 2 కేజీల గంజాయి, బైకులు స్వాధీనం

**గొలుగొండ ప్రజా ప్రతిభ**

మండలంలోని కృష్ణదేవిపేట గ్రామ సమీపంలో
అనకాపల్లి జిల్లా ఎస్పీ, నర్సీపట్నం డీఎస్పీ రూరల్ సీఐల ఆదేశాల మేరకు కృష్ణదేవి పేట పోలీసులు బుధవారం ఉదయం గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు.
వివరాల్లోకెళ్తే కృష్ణ దేవి పేట ఎస్సై రిషికేశ్వరరావు వారి సిబ్బంది బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఏ.ఎల్ పురం గ్రామ శివార్లలోని అల్లూరి పార్క్ సమీపంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రెండు మోటార్ సైకిళ్లపై అనుమానాస్పదంగా వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి సోదా చేశారు.వారి వద్ద అక్రమంగా తరలిస్తున్న 02 కేజీల గంజాయి లభ్యం కావడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.కూడ రాధాకృష్ణ (కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా)కోన గణపతి (కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా)గంగిరెడ్ల సాయి కుమార్ (నర్సీపట్నం గ్రామం, అనకాపల్లి జిల్లా)నిందితుల వద్ద నుండి 02 కేజీల గంజాయితో పాటు, రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు మరియు రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పోలీసులు హెచ్చరించారు.

## వేసవి దొంగతనాలపై పోలీసులు విస్తృత ప్రచారం

**పాంప్లెంట్లు పంచుతూ అవగాహన కల్పిస్తున్న రూరల్ పోలీసులు**





**అనకాపల్లి బ్యూరో/ఎలమంచిలి ప్రజా ప్రతిభ ఏప్రిల్ 1:**

వేసవికాలంలో దొంగతనాలు జరిగేందుకు అవకాశం ఉండడంతో పోలీసులు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ సంబంధించి పలు ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర నేతృత్వంలో పలుచోట్ల పాంప్లెట్లు పంచడంతోపాటు దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదే విధంగా ఇల్లు విడిచి దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు కచ్చితంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంతేకాకుండా వస్తువులు సైతం జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. పలుచోట్ల అవగాహన కల్పిస్తూ గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చూపించారు. ప్రముఖ ప్రదేశాల తో పాటు ప్రభుత్వ కార్యాలయాలు జన సందర్శన ఉన్నచోట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య

**ఎలమంచిలి (ప్రజా ప్రతిభ) ఏప్రిల్ 1:**



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కు చెందిన తెరపల్లి నూకరాజు మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలలోకి వెళితే ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో సుహాసిని నూకరాజు దంపతులు కుమారుడుకు బాగోకపోవడంతో 29న ప్రభుత్వంలో చేర్పించారు. కాగా మరుసటి రోజు రాత్రి అక్కడ సెల్ఫోన్ పోవడంతో పలువురు నూకరాజును అనుమానించారు. ఈ విషయంతో మనస్థాపానికి గురై 31వ తేదీ మంగళవారం మధ్యాహ్నం తాను చనిపోబోతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఇంటికి వచ్చి చూసేసరికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. జరిగిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎలమంచిలి పట్టణ ఎస్సై తెలిపారు

## విద్యార్థుల మెనూ సక్రమంగా అమలు చేయాలి

- ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్



**నాతవరం, ఏప్రిల్,01,(ప్రజా ప్రతిభ)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండలంలో పాఠశాలలు, హాస్టళ్లను ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. ఈ మేరకు మర్రిపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ హాస్టళ్లలో కిచెన్ గార్డెన్ల పరిస్థితిని పరిశీలించారు. పాఠశ లలు, హాస్టళ్లలో కిచెన్ గార్డెన్లు ఎంతవరకు నిర్వహిస్తున్నారో, అందులో పండిస్తున్న కూరగాయల స్థితి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో వాటి వినియోగం వంటి అంశాలను పరిశీలించారు. అలాగే వంటకు ఉపయోగించిన నీరు, స్నాన గదుల్లో ఉపయోగించిన నీరు వృథా కాకుండా వాటిని మళ్లీ వినియోగిస్తూ కిచెన్ గా ర్డన్ల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. కిచెన్ గార్డెన్లను మరింత సమర్థవం తంగా అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి 2, కె, వరహాలబాబు ఉన్నారు

## కాశీపురంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

- రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ కుళాయిలు ప్రారంభం



**దేవరాపల్లి, ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ):**

మండలంలోని కాశీపురం గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ. కోటి వ్యయంతో నిర్మించిన రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఇంటింటి తాగునీటి కుళాయిలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. టీడీపీ పూర్వ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు మహిళలు, గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. కోలాట నృత్య ప్రదర్శనల నడుమ ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి అటవీ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై నిఘా

- డ్రోన్ కెమెరాతో మాకవరపాలెం కోటవురట్ల సరిహద్దు ప్రాంతంలో పరిశీలన

గంజాయి పేకాట కోడిపందాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి



**అనకాపల్లి బ్యూరో ప్రజా ప్రతిభ ఏప్రిల్ 1:**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని భారీగా విస్తరించి ఉన్న పెద్దపల్లి అటవీ ప్రాంతంలో కోటవురట్ల మాకవరపాలెం సరిహద్దు ప్రాంతంలో డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తో పాటు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర మాట్లాడుతూ ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన గంజాయి అక్రమ రవాణా పేకాట కోడిపందాలు వంటి వి నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా పెద్దపల్లిలో పలు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు పోలవరం కాలవ కొండ ప్రాంతం వంటి ప్రదేశాలను సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానిత ప్రాంతాలలో మరింత భద్రత చర్యలు చేపడుతున్నారు. అన్నిటికి మించి సిఐ ధనుంజ రావు నేతృత్వంలో ఇటీవల పెద్దపల్లిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంజా మత్తు పదార్థాలు వంటివి సేవించడం ద్వారా జరిగే అనర్థాలను వివరించడంతోపాటు కుటుంబాలు విచ్చిన్నం వంటి అంశాలపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పెద్దపెల్లి అటవీ ప్రాంతం వంటి ప్రదేశాలలో పోలీసులు డ్రోన్ ప్రయోగించడం ద్వారా పలువురు అప్రమత్తమవుతున్నారు. నిత్యం నిఘా ఉంటుందని అంతేకాకుండా ఎవరైనా ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
గురువారం
2 ఏప్రిల్ 2026

# బస్సు ఆక్సిడెంట్ కేసులో ముద్దాయిలు

**- అరెస్టు చేసిన మార్కాపురం జిల్లా పోలీసులు.**

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01,(ప్రజా ప్రతిభ ):**

బస్సు ఆక్సిడెంట్ కేసులో ముద్దాయిలను,అరెస్టు చేసిన మార్కాపురం జిల్లా పోలీసులు. క్రైమ్ నెంబర్, 22/2026, యూ /ఎస్ 105, 125(ఎ ), 125(బి ) బిఎన్ఎస్ అఫ్ మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్. నేరం జరిగిన తేదీ, 26.03.2026 వ తేది ఉదయం 05.40 గంటల సమయంలో మార్కాపురం మండలం, రాయవరం గ్రామం దాటిన తరువాత మెడికల్ కాలేజి దగ్గరలో ఎన్ హెచ్ -565 కొండ మూల మలుపు వద్ద. పిర్యాది,చెంబేటి మేఘన తండ్రి మల్లిఖార్జున, వయస్సు 19 సం..రాలు, స్టూడెంట్, వింజమూర్ గ్రామం మరియు మండల, నెల్లూరు జిల్లా. ముద్దాయిలు,1.పందెం యువరాజు తండ్రి జీవ రత్నం, వయస్సు 21 సం.రాలు, మార్కండపురం గ్రామము, పామూరు మండలం, మార్కాపురం జిల్లా. డ్రైవర్ అఫ్ హరి కృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు బీరింగ్ చీశీ. ఎఆర్ 20 డి 0487. 2.పాపన హరిబాబు, హరి కృష్ణ ఎస్/ఓ అంకిరెడ్డి, వయస్సు 43 సం..రాలు, కులం రెడ్డి, ఓనర్ అఫ్ హరికృష్ణ ట్రావెల్స్, నివాసం జర్రవారిపాలెం గ్రామము, కలిగిరి మండలం, నెల్లూరు జిల్లా. ఓనర్ అఫ్ హరి కృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు బీరింగ్ నెంబర్. ఎఆర్ 20 డి 0487. నెంబర్స్ .అఫ్ డిసెస్డ్ : 14,నెంబర్స్ అఫ్ ఇంజ్రేడ్ : 29,వివరాలు, హరికృష్ణ ట్రావెల్స్ యజమాని సెకండ్ హ్యాండ్ బస్సులు కొనుగోలు చేసి, కలిగిరి నుండి జగిత్యాల, హైదరాబాద్ మరియు బెంగళూరులకు బస్సులను తిప్పుతూ వుండే వాడు. ఈ క్రమంలో సుమారు 8 నెలల క్రితం హైదరాబాద్ లో శ్రావణి ట్రావెల్స్ నడుపుతున్న యార్లగడ్డ కోటేశ్వర రావు అనే అతని వద్ద ఞా= 20 ఐ 0487 అనే బస్సు సెకండ్ హ్యాండ్ క్రింద కొనుగోలు చేసి, కలిగిరి నుండి జగిత్యాల మరియు నిర్మల్ తిప్పుతూ వుండేవాడు.మొదటి ముద్దాయి పందెం యువరాజు, యువ మొదట గా హరికృష్ణ ట్రావెల్స్ బస్సులకు క్లీనర్ గా సుమారు రెండు సవంత్సవరల నుండి పనిచేస్తూ, క్లీనర్ గా వెళ్ళేటప్పుడు బస్సు ను కూడా డ్రైవింగ్ చేస్తూ వుండేవాడు. ఈ క్రమంలో హరికృష్ణ ట్రావెల్స్ ఓనర్ అయిన రెండోవ ముద్దాయి, హరిబాబు,హరికృష్ణ, హెవీ డ్రైవర్ కు అయితే ఎక్కవ డబ్బులు ఇవ్వాలి అని, గత 8 నెలల నుండి ఎఆర్ 20 ఐ 0487 బస్సు కు మొదటి ముద్దాయి కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయిన తక్కువ డబ్బులకు వస్తాడని సదరు బస్సు కు డ్రైవర్ గా పెట్టుకొన్నాడు. తేదీ, 25.03.2026 న ఎఆర్ 20 డి 0487 నెంబర్ గల హరికృష్ణ ట్రావెల్స్ ప్రైవేటు బస్సు మొత్తం 44 మంది ప్రయాణికులతో (ఇద్దరు చిన్న పిల్లలుతో సహా) జగిత్యాల నుండి కలిగిరి కి లైసెన్స్ లేని మొదటి ముద్దాయి ఒక్కడే బస్సు కు డ్రైవర్ గా మరియు క్లీనర్ గా మహేంద్ర రెడ్డి వుండి బస్సు జగిత్యాల నుండి బయలుదేరి వస్తుండే క్రమంలో, మధ్యలో సుమారు మూడు సార్లు బస్సు సెన్సార్ ప్రాబ్లం వల్లన ఇంజిన్ ఆగి పోతుంది అని బస్సు డ్రైవర్ మొదటి ముద్దాయి యువరాజు, హరికృష్ణ ట్రావెల్స్ యజమాని అయిన రెండోవ ముద్దాయి హరిబాబు, హరికృష్ణ కు చెప్పినట్లు, రెండోవ ముద్దయి సలహా మేరకు బస్సు రిపేర్ చేసుకుంటూ వస్తున్నాడు. రెండోవ ముద్దాయి కి పదే పదే మొదటి ముద్దాయి బస్సు రిపేర్ వుంది అని చెప్పిన, వినకుండా ఇప్పటి ఇప్పుడు అర్ధరాత్రి వేరే బస్సు ఏర్పాటు చేయటం కుదరదు, మెకానిక్ షాపు లు కూడా వుండవు, నీవు ఎలాగు రిపేర్ చేసుకుంటూ తీసుకోని, రిజర్వేషన్ రూట్ అనగా వినుకొండ వైపు రోడ్డు బాగా లేదు, యర్రగొండపాలెం వైపు తీసుకోనిరా నేను ఎదురు వస్తాను అని చెప్పగా, మొదటి ముద్దాయి బస్సు యర్రగొండపాలెం వైపు తీసుకోని వస్తుండగా, యర్రగొండపాలెం టోల్ ప్లాజా వద్ద మరల బస్సు రిపేర్ రాగా, మొదటి ముద్దాయి బస్సు రిపరి చేసుకుంటూ వుండగా, కొంతమంది ప్రయాణికులు బస్సు డ్రైవర్ ను



అడుగగా, మా ఓనర్ చెప్పినాడు వస్తానని చెప్పినట్లు, హరికృష్ణ ట్రావెల్స్ యజమాని బస్సు కు ఎదురుగా వచ్చే క్రమంలో మార్కాపురం ఆగిపోయినట్లు. ఈ క్రమంలో బస్సు డ్రైవర్ మొదటి ముద్దాయి బస్సుకు మరల రిపేర్ వచ్చే లోపల కలిగిరి చేరాలి, అనే ఉద్దేశ్యముతో బస్సు ను అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యం గా నడుపుతూ, తేది 26.03.2026 సుమారు 5.40 గంటలకు, మార్కాపురం మండలంలోని, రాయవరం గ్రామం దాటిన తరువాత నిర్మాణంలో వున్నా మెడికల్ కాలేజి దగ్గరలో కొండా దిగే క్రమంలో వున్నా మూల మలుపు వద్దకు వచ్చే సరికి బస్సు పూర్తిగా కుడి వైపు వెళ్ళి, ఎదురుగా వస్తున్నా కంకర లోడు తో వస్తున్నా టిప్పర్ బేరింగ్ నెంబర్ : ఞా 39 ఖజ 5265 యొక్క డీజిల్ ట్యాంక్ ను గ్రుద్దగా, టిప్పర్ రోడ్డుకు అడ్డగా పడి డీజిల్ ట్యాంక్ పగిలి, డీజిల్ మొత్తం బస్సు పై న మరియు టిప్పర్ ఒక్కసారిగా బస్సు ముందు బాగం నుండి మంటలు వ్యాపించి బస్సు మొత్తం మంటలో చిక్కుకొని కాలిపోతుండగా, కొంతమంది ప్రయాణికులు ఎగ్జిట్ మరియు డోర్ గ్లాస్ పగుల కొట్టి బస్సు నుండి క్రిందకు దూకి తప్పించుకొన్నారు. బస్సు మంటలో చిక్కొని 14 సజీవ దహనం అయి చనిపోయినారు. మిగిలిన 28 ప్రయాణికులకు గాయాలు అయినవి. మొదటి ముద్దాయి మరియు రెండోవ ముద్దాయిలు ఇద్దరికి బస్సు కండిషన్ గురించి పూర్తిగా అవగాహన వుండి కూడా, ప్రయాణికుల భద్రత గాలికి వదిలేసి, ఏది అయిన ప్రమాదం జరిగితే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఉండటది అని కూడా తెలిసి, బస్సు ఎలాగు అయిన కలిగిరి తీసుకోని వెళ్ళాలనే ఉద్దశ్యంతో మొదటి ముద్దాయి వేగంగా నడిపి 14 మంది ప్రయాణికుల మరణనాకి మరియు 29 మంది గాయాలు అవుటకు కారణమైన ముద్దాయిల ఇద్దరిని ఈ రోజు రాబడిన సమాచారం మేరకు తేది 01.04.2026 న రాయవరం రైల్వే బ్రిడ్జి వద్ద మార్కాపురం డి.ఎస్.పి యు.నాగరాజు అరెస్ట్ చెయ్యడమైనది. ఆక్సిడెంట్ సమాచారం అందిన వెంటనే మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాలు, మేరకు మార్కాపురం డీస్పీ యూ.నాగరాజు సూచనల మేరకు మార్కాపురం సీఐ పి. సుబ్బారావు, ఎస్ఐ'లు మార్కాపురం టౌన్ మరియు రూరల్ మరియు వారి సిబ్బంది, మార్కాపురం ఫైర్ ఆఫీసర్ వారి సిబ్బంది, హైవే అథారిటీ అఫ్ ఇండియా వారి సిబ్బంది ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశం వద్ద వెళ్ళి బస్సు ప్రయాణికులను కాపాడిన అధికారులను మరియు సిబ్బందిని మార్కాపురం జిల్లా ఎస్పీ అభినందిచారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





**దేవరాపల్లి, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని నాగయ్యపేట గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కీలకమైన అడుగు పడింది. ఉపాధి హామీ నిధుల నుంచి రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ కర్రి పుష్ప (దేముళ్లు) ఆధ్వర్యంలో మహిళలు, యువకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రారంభించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సంపూర్ణ మౌలిక వసతులు కల్పించే దిశగా మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త కర్రి దేముళ్ల గ్రామానికి మరిన్ని అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు చల్లా కృష్ణవేణి (నానాజీ), రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మండల టిడిపి, బిజెపి, జనసేన పార్టీల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ), గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, టిడిపి నాయకులు కర్రి నాయుడు, సోమిరెడ్డి గోవింద, చల్లా తాతీయ్యలు, కడిమి నాగేశ్వరరావు, గట్రెడ్డి కొండలరావు, పిఆర్ ఏఈ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు శుభారంభం



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి సాయంత్రం జరిగే అంకురార్పణ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఇప్పటికే ఉత్సవాల వాతావరణం నెలకొంది. భక్తుల రాకపోకలు పెరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందు భాగంగా పూజా కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. అంకురార్పణతో ఉత్సవాలకు శ్రీకారం చుడుతూ పండితులు వేదమంత్రాల నడుమ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.రేపు తెల్లవారుజామున స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు.స్వామి వారి కల్యాణం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఆలయాన్ని అలంకరించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి, రాజ్యలక్ష్మి సేవా సంఘ మహిళలు పాల్గొని తలంబ్రాల తయారీలో నిమగ్నమయ్యారు. సంప్రదాయ దుస్తులతో భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కాపురం ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి దర్శనం పొందనున్నట్లు తెలుస్తోంది.

## అనారోగ్యంతో ఉన్న కోటిరెడ్డిని పరామర్శించిన అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,గిద్దలూరు నియోజకవర్గం బెస్తవారిపేట పట్టణంలో, అనారోగ్యంతో బాధపడుతున్న ఆవుల చిన్న కోటిరెడ్డిని, గిద్దలూరు మాజి ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కోటిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స, పొందిన అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న అన్నా రాంబాబు, బెస్తవారిపేటకు చేరుకుని కోటిరెడ్డిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు కూడా హాజరై కోటిరెడ్డికి మానసిక ధైర్యం ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, ఇలాంటి సమయంలో పరస్పరం ఆదుకోవడం అవసరమని అన్నా రాంబాబు సూచించారు.కోటిరెడ్డి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాల సందడి

**సీనియర్ రాజకీయ నాయకుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి.**

**మార్కాపురం మండల మాజీ ఉపాధ్యక్షుడు కేపీ కృష్ణమోహన్ రెడ్డి.**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో,ఈనెల 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో, ఆహ్వాన కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ప్రతీ ఏటా జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక స్థానం ఉండగా, ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం నేతృత్వంలో పాలకమండలి సభ్యులు, మార్కాపురం ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని, ఆయన నివాసంలో కలుసుకుని బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించి, సంప్రదాయ పద్ధతుల్లో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా ఆయన కుమారుడు, యూవ రాజకీయ నాయకుడు, మార్కాపురం మండలం మాజీ ఉపాధ్యక్షుడు కేపీ కృష్ణమోహన్ రెడ్డిని కూడా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను వివరించి, భక్తులతో కలిసి పాల్గొనాలని అభ్యర్థించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, వాహన సేవలు, ఊరేగింపులు నిర్వహించనున్నట్లు దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. అంకురార్పణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు స్వామి వారి కల్యాణోత్సవం, రథోత్సవం, పుష్పయాగం వంటి ముఖ్య ఘట్టాలతో కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రాంతీయ భక్తులతో పాటు సమీప ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా దేవస్థానం తరఫున తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే భద్రత పరంగా కూడా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.మార్కాపురం పట్టణంలో ఇప్పటికే ఉత్సవాల వాతావరణం నెలకొంది. ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రపరిచి, అలంకరణ పనులు చేపడుతున్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. వ్యాపార వర్గాలు, సేవా సంస్థలు కూడా తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వస్తున్నాయి.బ్రహ్మోత్సవాలు భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సమగ్ర చర్యలు తీసుకోవాలి



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం నూతన జిల్లా కేంద్రంలో అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ రోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాయకులు కలిసి పూల బోకేతో స్వాగతం పలికి తమ సమస్యలను, డిమాండ్లను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పానుగంటి షాలెం రాజు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని అనేక గ్రామాల్లో దళితులు భూసంబంధిత సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల పంపిణీ, సాగుభూముల రికార్డుల సరిదిద్దడం, ఆక్రమణల తొలగింపు వంటి అంశాలలో ఆలస్యం జరుగుతోందని, వీటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భూమి లేని పేద కుటుంబాలకు సాగుభూములు కేటాయించి, జీవనోపాధి అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరే విధంగా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. దళిత బస్తీలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలవాలని కోరారు. ఈ కేసులో న్యాయం జరగేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని, విచారణ వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు బీమా సొమ్ము అందే వరకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, ప్రతి కుటుంబానికి ఇరవై లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు, పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అదే విధంగా కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో సామాజిక సంస్కర్తల జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే జయంతులను జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు భాగస్వామ్యం అయ్యేలా సమన్వయం చేయాలని కోరారు. జయంతి వేడుకలను సామాజిక చైతన్య వేదికలుగా ఉపయోగించి యువతలో అవగాహన పెంచాలని అభిప్రాయపడ్డారు.జిల్లాలో సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా వినేందుకు నియమితంగా గ్రీవెన్స్ సమావేశాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందాటి పీటర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్, జిల్లా నాయకులు దారివేముల రమేష్, బూదాల ఆనంద్, గాలేబు భాస్కర్, మహిళా నాయకులు జయమ్మ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం లక్ష్మి చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు

**వైస్సార్సీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబుకు ఆహ్వానం.**

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఈనెల 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జి అన్నా రాంబాబును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతుండగా, ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. అంకురార్పణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో స్వామివారి కళ్యాణం, వాహన సేవలు, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని సూచించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఒంగోలు పార్టీ కార్యాలయంలో వైస్సార్సీపీ కీలక సమీక్ష సమావేశం

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):



ప్రకాశం జిల్లా, కేంద్రం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు, పరిశీలకులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక మార్గదర్శకాలు అందించారు. ఈ సమావేశానికి దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివ శంకర్ రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, కొండపి నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.సమావేశం ప్రారంభంలో జిల్లా స్థాయి రాజకీయ పరిస్థితులు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులు, కార్యకర్తల చురుకుదనం, ప్రజలలో పార్టీపై ఉన్న నమ్మకం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం మమేకం కావాలని నాయకులు సూచించారు.రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు ప్రజల హృదయాలలో బలంగా నాటుకుపోయాయని, వాటిని మరింత విస్తరింపచేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపైన ఉందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా వ్యవహరించాలని సూచించారు.దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో పార్టీ మరింత బలంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా పెద్ద విజయాలను సాధించగల సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని తెలిపారు.జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ, మహిళా కార్యకర్తలు కూడా పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ స్థాయిలో మహిళలను చైతన్యపరచాలని సూచించారు.ఇతర నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయడం చాలా ముఖ్యమని, ప్రతి ఇంటికి పార్టీ సేవలను చేరవేయాలని అన్నారు. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఇటీవల రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గాల వారీగా బూత్ స్థాయి కమిటీలను మరింత చురుకుగా మార్చాలని, పార్టీ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించాలని నిర్ణయించారు.అదేవిధంగా, రాబోయే రోజులలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కూడా విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామ పర్యటనలు, ప్రజా సమావేశాలు, అవగాహన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు.సమావేశం మొత్తం సానుకూల వాతావరణంలో కొనసాగి, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడానికి అన్ని స్థాయిల్లో సమన్వయం పెంచాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశం ద్వారా పార్టీకి కొత్త ఉత్సాహం, దిశా నిర్దేశం లభించిందని కార్యకర్తలు భావించారు.

# అమరావతి పేరిట లక్షల కోట్ల దోపిడీ

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని జగన్ తీవ్ర ఆక్షేపణ

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):



తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజధాని అంశంపై విస్తృతంగా మాట్లాడారు. అమరావతి పేరుతో జరుగుతున్నది అభివృద్ధి కాదని, పెద్ద ఎత్తున అవినీతి, దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి శాసనసభలో తీర్మానాలు, రాజకీయ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. పరిపాలన అంటే ప్రజల సంక్షేమం, సమతుల అభివృద్ధి కావాల్సి ఉండగా, అవినీతి, కమీషన్లు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు మాత్రమే ప్రాధాన్యంగా మారాయని విమర్శించారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి ప్రాజెక్ట్ ప్రజల ప్రయోజనాలకంటే కొందరి లాభాల కోసం నడుస్తోందని అన్నారు.రాజధాని అనే పదం రాజ్యాంగంలో లేదని, రాష్ట్రాలే తమ పాలనా కేంద్రాలను నిర్ణయించుకుంటాయని జగన్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విషయాన్ని కోర్టులో వెల్లడించిందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఉదాహరణలు చూపిస్తూ, కేంద్రం ఎక్కడా రాజధానులు నిర్ణయించలేదని చెప్పారు. అమరావతి కోసం మొదటగా తీసుకున్న 50 వేల ఎకరాల భూములకే ఇప్పటికీ పూర్తి స్థాయి మౌలిక వసతులు లేవని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో మరో 50 వేల ఎకరాలు చేర్చడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ మార్పులు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు.మౌలిక వసతుల కోసం మాత్రమే రూ.2 లక్షల కోట్లు అవసరమని చెప్పిన నేపథ్యంలో, ఈ మొత్తాన్ని ఎలా సమకూరుస్తారని ప్రశ్నించారు. ఏడేళ్లలో కేవలం రూ.8 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు లక్షల కోట్ల ప్రాజెక్ట్ గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఈ వేగంతో వెళ్తే అమరావతి పూర్తి కావడానికి శతాబ్దం పడుతుందని విమర్శించారు.అమరావతిలో నిర్మాణాల ఖర్చులు అనూహ్యంగా పెరిగాయని, చదరపు అడుగుకు రూ.11 వేల నుంచి రూ.14 వేల వరకు చూపడం వెనుక భారీ అవకతవకలు ఉన్నాయని ఆరోపించారు. ఇతర నగరాల్లో ఫైవ్ స్టార్ స్థాయి నిర్మాణాలు కూడా అంతకంటే తక్కువ ఖర్చుతో పూర్తవుతున్నాయని చెప్పారు.టెండర్ల వ్యవహారంలో పారదర్శకత లేకపోవడం, పాత కాంట్రాక్టర్లకే మళ్లీ పనులు ఇవ్వడం, రేట్లు పెంచడం వంటి చర్యలు అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇసుక ఉచితం, పన్నుల మినహాయింపులు, ఇతర సబ్సిడీలు ఉన్నా కూడా ఖర్చులు పెరగడం అనుమానాస్పదమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింటోందని, అప్పుల భారం పెరుగుతోందని అన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల అప్పులు తీసుకున్న ప్రభుత్వం, ఇంకా భారీ ప్రాజెక్టులు చేపడితే పరిస్థితి మరింత క్షీణిస్తుందని హెచ్చరించారు. సంక్షేమ పథకాలు ఆగిపోవడం, విద్య, ఆరోగ్యం రంగాలు ప్రభావితమవడం దీనికి ఉదాహరణలని చెప్పారు.ఉద్యోగులకు వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, జీతాలు కూడా అప్పులతో చెల్లించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో అమరావతిపై భారీగా ఖర్చు పెట్టడం ప్రజలపై మరింత భారం మోపడం అవుతుందని వ్యాఖ్యానించారు.అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ ఆచరణ సాధ్యమైన అభివృద్ధి అవసరమని జగన్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మూడు రాజధానుల ఆలోచనను సమతుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిందని తెలిపారు. విశాఖను కార్యనిర్వాహక కేంద్రంగా అభివృద్ధి చేస్తే తక్కువ ఖర్చుతో వేగంగా ఫలితాలు సాధ్యమని వివరించారు.కర్నూలును న్యాయ కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా రాయలసీమకు న్యాయం జరుగుతుందని, అమరావతిని శాసన కేంద్రంగా కొనసాగించడం ద్వారా రైతుల ప్రయోజనాలు కాపాడతామని తెలిపారు. ఈ విధానం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.ఇక ప్రత్యామ్నాయంగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి అభివృద్ధి కారిడార్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే మౌలిక సదుపాయాలు, జనాభా, రవాణా సౌకర్యాలు ఉన్నాయని, తక్కువ పెట్టుబడితో పెద్ద స్థాయిలో అభివృద్ధి సాధ్యమని వివరించారు. ఈ కారిడార్‌ను గ్రోత్ ఇంజిన్‌గా మార్చితే రాష్ట్రానికి ఆదాయం, ఉద్యోగాలు పెరుగుతాయని చెప్పారు.లక్ష ఎకరాల అమరావతి ప్రాజెక్ట్ అనేది ఆచరణలో సాధ్యం కాని కలల ప్రణాళికగా మారిందని విమర్శించారు. ప్రజల డబ్బుతో భారీ ప్రాజెక్టులు చేపట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజల ప్రయోజనాలు, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఆచరణ సాధ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని, భావోద్వేగాల కంటే వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని జగన్ పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం భారీ ప్రాజెక్టులు కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# కిట్స్‌లో ఐదు రోజుల వర్క్‌షాప్ ఘనంగా ముగింపు

## - సాంకేతిక నైపుణ్యాల్లో విద్యార్థులకు నూతన దిశ.

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):





మార్కాపురం పట్టణంలోని కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన పైథాన్ మరియు ఆండ్రాయిడ్ వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనను పెంపొందిస్తూ, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు బలమైన పునాది వేసింది.ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం లేకుండా ఎదగడం కష్టమని పేర్కొన్నారు. ముఖ్యంగా పైథాన్ ప్రోగ్రామింగ్ మరియు ఆండ్రాయిడ్ అప్లికేషన్ అభివృద్ధి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రాయోగిక పరిజ్ఞానాన్ని కూడ సంపాదించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు స్వయంగా యాప్‌లను రూపొందించే స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో ప్రతి రోజూ విభిన్న అంశాలపై సమగ్రంగా బోధన జరిగింది. మొదటి రోజు ప్రోగ్రామింగ్ పునాది అంశాలపై దృష్టి సారించగా, తరువాతి రోజుల్లో పైథాన్ లో డేటా నిర్మాణాలు, ఫంక్షన్‌లు, ఫైల్ హ్యాండ్లింగ్ వంటి అంశాలను వివరించారు. ఆ తరువాత ఆండ్రాయిడ్ అప్లికేషన్ రూపకల్పన, యూజర్ ఇంటర్‌ఫేస్ నిర్మాణం, డేటా నిర్వహణ వంటి అంశాలను ప్రాక్టికల్ విధానంలో నేర్పించారు.ప్రత్యేకంగా నిర్వహించిన ప్రాక్టికల్ సెషన్‌లలో విద్యార్థులు స్వయంగా కోడ్ రాస్తూ ప్రత్యక్ష ప్రాజెక్టులను రూపొందించడం విశేషం. శిక్షకులు వై. దివ్యశ్రీ, ఎల్. వనజ మార్గదర్శకత్వంలో విద్యార్థులు చిన్న చిన్న యాప్‌లను అభివృద్ధి చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా సమస్యలను విశ్లేషించడం, పరిష్కార మార్గాలను అన్వేషించడం, కోడింగ్ లో లోపాలను సరిదిద్దడం వంటి నైపుణ్యాలను విద్యార్థులు అలవర్చుకున్నారు.వైస్ ప్రిన్సిపాల్ మరియు ఈసీఈ విభాగాధిపతి ఏ. రంగనాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం అనేది ప్రతి ఇంజనీర్‌కు అత్యవసరమని చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు.హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి పి. రామ్మోహన్ మాట్లాడుతూ, పైథాన్ భాష వినియోగం రోజురోజుకు పెరుగుతోందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, వెబ్ అప్లికేషన్ అభివృద్ధి వంటి అనేక రంగాల్లో దీనికి ప్రాముఖ్యత పెరుగుతోందని వివరించారు. ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ల అభివృద్ధిలో పైథాన్ ఉపయోగం ఎలా ఉండగలదో విద్యార్థులకు వివరించి, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించారు.రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఎం. రమణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సంపాదించిన ఈ నైపుణ్యాలు భవిష్యత్‌లో దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను పొందేందుకు తోడ్పడతాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు కేవలం సూత్రాలకే పరిమితం కాకుండా, ప్రత్యక్ష అనుభవం ద్వారా మొబైల్ టెక్నాలజీపై పూర్తి అవగాహన పొందారు. సమూహాలుగా పని చేస్తూ ప్రాజెక్టులను రూపొందించడం ద్వారా టీమ్ వర్క్ ప్రాముఖ్యతను గ్రహించారు. కొందరు విద్యార్థులు తమ స్వంత ఆలోచనలతో వినూత్న యాప్ నమూనాలను రూపొందించి అధ్యాపకుల ప్రశంసలు పొందారు.కార్యక్రమం చివరి రోజు నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్‌లో సాంకేతిక రంగంలో ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బెట్టింగ్ ఆడితే బెండు తీస్తా

## - బెట్టింగ్ మాఫియాపై పొదిలి సి.ఐ కఠిన హెచ్చరిక

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01,(ప్రజా ప్రతిభ):




మార్కాపురం జిల్లా,ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పొదిలి సర్కిల్ పరిధిలో బెట్టింగ్ నిర్వహించే వారిపై, ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ రాజేష్ స్పష్టంచేశారు. బెట్టింగ్ ఆడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇటీవలి కాలంలో యువతలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ అలవాటు పెరుగుతోందని, ఇది వారి భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ లాభాల ఆశతో యువకులు అప్పుల పాలవుతూ కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగంపై పర్యవేక్షణ అవసరమని, అనుమానాస్పద యాప్స్, ట్రాన్సాక్షన్లపై గమనించాలని సూచించారు.పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో ఎక్కడైనా బెట్టింగ్ నిర్వహణ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలు సహకరిస్తేనే ఈ అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించగలమని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో కూడా బెట్టింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా ఎస్పి హర్షవర్ధన్ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.బెట్టింగ్ మాఫియాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన కలెక్టర్



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రియల్ 1 ( ప్రజా ప్రతిభ)

మార్కాపురం మండలం గొట్టిపడియ వద్ద రూ.1290 కోట్లతో జరుగుతున్న జల జీవన్ మిషన్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పరిశీలించారు. జిల్లాలో తాగునీటి పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు చేస్తున్న విధానం, ఇంతవరకు పూర్తయిన పనులు, చేయాల్సిన వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆలస్యం చేయవద్దని అధికారులకు హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఆర్ డబ్లూఎస్ ఈఈ సురేష్ బాబు, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే 'ఒకటో తేదీ' పింఛన్



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 1 ( ప్రజా ప్రతిభ):

ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లను చేరవేస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికీ వెళ్లి, లబ్ధిదారులకు నేరుగా ?4,000 నగదును అందజేసి వారి ముఖాల్లో ఆనందాన్ని చూశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు నేడు ఒకటో తేదీనే పింఛన్ అందుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కే.కొత్తపల్లి గ్రామానికి ప్రత్యేక అధికారి

## మార్కాపురం మండల తహసీల్దార్ చిరంజీవిని నియామకం

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01,(ప్రజా ప్రతిభ):



మార్కాపురం మండలం పరిధిలోని కే.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిపాలనను సక్రమంగా నడిపించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామానికి ప్రత్యేక అధికారిగా మార్కాపురం మండల తహసీల్దార్ చిరంజీవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా గ్రామ పరిపాలనలో చురుకుదనం పెరిగి, అభివృద్ధి కార్యక్రమాలు వేగం అందుకుంటాయని అధికారులు భావిస్తున్నారు.గ్రామ పంచాయతీలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలపై దృష్టి సారించడం ప్రత్యేక అధికారిగా ఆయన ముందున్న ప్రధాన బాధ్యతలుగా ఉన్నాయి. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్థాయిలో సూచనలు అందినట్లు సమాచారం.ఇటీవల కాలంలో పంచాయతీ పరిపాలనలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది.పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి నెలకొల్పడం, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను అమలు చేయడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు స్వాగతించారు. గ్రామాభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, కాలువలు, పంచాయతీ సేవల మెరుగుదలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ స్థితిగతులను సమగ్రంగా సమీక్షించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.గ్రామంలో పరిపాలన పటిష్టం కావడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని ఆశిస్తున్నారు.

# మార్కాపురంలో దాహార్తి తీర్చే చలివేంద్రం ప్రారంభం

## వేసవిలో ప్రజలకు ఊరటనిచ్చే మానవతా సేవా కార్యక్రమం

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, వేసవికాలం ప్రారంభమవుతున్న వేళ మండుతున్న ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించే దిశగా మార్కాపురం పట్టణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఒక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పట్టణంలోని రద్దీ ప్రాంతమైన దోర్నాల బస్టాండ్ సమీపంలో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం రోజంతా ప్రయాణికులు, కూలీలు, పేద ప్రజలకు చల్లని తాగునీరు అందించే విధంగా సిద్ధం చేశారు. చలివేంద్ర ప్రారంభ కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ సేవా భావాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో గోలమారి శ్రీనివాస్ రెడ్డి, వివేకానంద విద్యాపీఠం అధ్యక్షులు పేరం పెద్ద సత్యనారాయణ, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు వేసవికాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా రోడ్లపై ప్రయాణించే వారు, ఆటో డ్రైవర్లు, కూలీలు, రోజువారీ కూలి పనులు చేసే వారు, అలాగే పేదవర్గాలకు చెందిన ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బంది పడే పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. అలాంటి సమయంలో చలివేంద్రాల ఏర్పాటు ద్వారా చల్లని నీరు, మజ్జిగ, పానకాలు అందించడం వారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది మన సంస్కృతిలో ఒక గొప్ప సేవా కార్యక్రమమని, ఇది మనిషి మనిషికి సహాయం చేసే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని వివరించారు. దాహంతో అలమటించే ఒక వ్యక్తికి ఒక గ్లాస్ చల్లని నీరు అందించడం అతని ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, మనిషితనాన్ని నిలబెట్టే చర్యగా నిలుస్తుందని పేర్కొన్నారు. చిన్న సహాయం అయినప్పటికీ అది ఒకరి ప్రాణాలకు ఉపశమనం ఇవ్వగలదని, అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానవతా సేవా సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా మార్కాపురం పట్టణంలో మరియు పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, పేదలకు అవసరమైన సహాయం అందించడం, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతూ సామాజిక బాధ్యతను నెరవేర్చుతోందని వివరించారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ ప్రజలకు, పరిసర గ్రామాల ప్రజలకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం తిరుణాల శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుణాల సందర్భంగా పట్టణానికి వచ్చే భక్తులు, సందర్శకులు ఈ చలివేంద్రం ద్వారా తాగునీరు పొందగలరని తెలిపారు. దీంతో ఈ చలివేంద్రం కేవలం స్థానిక ప్రజలకే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా మారనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. చలివేంద్రం వద్ద తాగునీటితో పాటు మజ్జిగ, పానకాలు కూడా అందించే ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రోజంతా నీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా వాలంటీర్లను నియమించి నిర్వహణ చేపడుతున్నారని చెప్పారు. పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నీటి నిల్వ, పంపిణీ విధానాలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి తడికమల్ల శ్రీనివాసులు, అనుమల ఆంజనేయులు, ఎస్‌విఎల్, పి చెంచయ్య, పి వి కృష్ణారావు, ఆర్‌కేజీ, బచ్చు సుబ్రహ్మణ్యం, భీమవరం వెంకటేశ్వరరెడ్డి, గంగిశెట్టి కిరణ్, మహబూబ్ భాష, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మానవతా సేవా సంస్థ చేపట్టిన ఈ చలివేంద్రం వేసవికాలంలో ప్రజలకు చల్లని ఊరటను అందించడంతో పాటు సేవా భావాన్ని మరింత బలపరుస్తోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై మరిన్ని ప్రదేశాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు.




# జల జీవన్ మిషన్ పనుల్లో ఆలస్యం అసహ్యం, కలెక్టర్ తీవ్ర హెచ్చరిక

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలంలో అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పనుల పురోగతిపై, జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత బుధవారం విస్తృతంగా పరిశీలన చేపట్టారు. గొట్టిపడియ గ్రామ పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1290 కోట్ల భారీ వ్యయంతో కొనసాగుతున్న ఈ ప్రాజెక్టును స్థలానికి వెళ్లి స్వయంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరతను పూర్తిగా నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పనులు సమయానికి పూర్తి కావడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండాలనీ, ఎలాంటి కారణాలతోనైనా ఆలస్యం జరిగితే అది సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న విధానాన్ని పూర్తిగా పరిశీలిస్తూ, ఇప్పటివరకు పూర్తి చేసిన పనులు, ప్రస్తుత దశలో ఉన్న నిర్మాణాలు, ఇంకా చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. పైప్‌లైన్ వేసే విధానం, నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణం, పంపింగ్ సిస్టమ్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రాజెక్టు అమలు సమయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. తాత్కాలికంగా పనులు పూర్తి చేయడం కంటే, దీర్ఘకాలికంగా ప్రజలకు ఉపయోగపడేలా పనులు ఉండాలని చెప్పారు. ఎక్కడైనా నాసిరకం పనులు గుర్తించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని రోజువారీగా సమీక్షించాలని అధికారులకు ఆదేశించారు. పనుల అమలులో విభాగాల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఎటువంటి అడ్డంకులు ఉన్నా వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. కాంట్రాక్టర్లు పనులను నిర్లక్ష్యంగా నిర్వహిస్తే సహించబోమని, అవసరమైతే కాంట్రాక్టులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని, అది నెరవేరే వరకు అధికారులు కృషి చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటి అవసరం మరింత పెరుగుతుందని, అందువల్ల పనులను వేగవంతం చేయడం అత్యవసరమని అన్నారు. ఈ తనిఖీ సందర్భంగా స్థానిక ప్రజలతో కూడా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరా అంతరాయంగా ఉందని ప్రజలు తెలియజేయగా, వెంటనే తాత్కాలిక ఏర్పాట్లు చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరై పనుల పురోగతిపై వివరణ ఇచ్చారు. జిల్లా పౌర సంబంధాల విభాగం విడుదల చేసిన ప్రకటనలో, జల జీవన్ మిషన్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి జిల్లాలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందించే లక్ష్యంతో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.

# త్రిపురాంతకంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్01,(ప్రజా ప్రతిభ).**

త్రిపురాంతకం పట్టణంలో పేదల సేవకు అంకితభావంతో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అధికారులు పాల్గొన్నారు. మొదటగా అమ్మవారి శాల బజారులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ దారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. అదే కార్యక్రమంలో భాగంగా త్రిపురాంతకం మండలంలో స్వచ్ఛ రథాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు త్రిపురాంతకం మండల తహశీల్దార్ , ఎంపీడీఓ , పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది, మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న పిఎంకె ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు



**శాంతిపురం,ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ):**

ఎన్టీఆర్ బరోసా పెన్షన్ల పంపిణీకి లో భాగంగా శాంతిపురం మండలం లోని రాళ్ళబూదుగూరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో పిఎంకె ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు, అనంతర ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిదర్శనమని గ్రామస్తులు తో పేర్కొన్నాను. ఈ కార్యక్రమంలో వృద్ధాప్య, వికలాంగుల, వితంతు తదితర సామాజిక భద్రతా పెన్షన్ల లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. ఒక రోజు ముందుగానే పెన్షన్ అందడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు బసవరాజు , యూనిట్ ఇంచార్జ్ ఆర్.ఎస్. మణి,నాయకులు జయరాజ్, కుమార్, వాజిద్,బాబు, గోపినాథ్,ఎంఆర్‌నారాయణ, పరమశివం,కలీం,ఆనంద్ నాయకులు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అందిస్తోంది మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం,ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ):**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేదలకు భరోసాని కల్పిస్తుంది అని టీడీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శాంతిపురం మండలంలో గ్రామాలలో ఉదయం 7 గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సి.బండపల్లి,64 పెద్దూరు, సోలిశెట్టిపల్లి,రాళ్ళబూదుగూరు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులు,వితంతులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, డయాలసిస్ పేషంట్ల కు 10 వేలు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వారికి 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. పేదల సేవలు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## యువత మార్పు దిశగా పోలీసుల దృఢ చర్యలు.

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు, ఎస్పి హర్షవర్ధన్ రాజు

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):**



ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. నేరాల నియంత్రణతో పాటు సమాజంలో శాంతిభద్రతలు కాపాడటమే ప్రధాన లక్ష్యంగా పోలీసులు విస్తృత చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు, చెడు నడతగలవారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ మార్పు దిశగా దారితీస్తున్నారు. మార్చి నెలలో ఒకటో తేదీ నుంచి ముప్పై ఒకటో తేదీ వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. రాత్రి పగలు గస్తీ కట్టుదిట్టం చేసి మొత్తం పదకొండు వేల ఏడువందల నలభై ఒకరు అనుమానితులను తనిఖీ చేశారు. వారిలో పాత కేసులకు సంబంధించిన పద్దెనిమిది మందిని గుర్తించి స్టేషన్లకు తరలించారు. విచారణ అనంతరం అవసరాన్ని బట్టి బైండ్ ఓవర్ చేసి, కౌన్సెలింగ్ నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు నాలుగు కేసులు నమోదు చేసి పది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఇరవై నాలుగు కిలోలకుపైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్, రైల్వే పోలీసులతో కలిసి చేపట్టిన సంయుక్త తనిఖీల్లో రైళ్లలో మరో పదమూడు కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ చర్యలు మాదకద్రవ్యాలపై పోలీసులు ఎంత కట్టుదిట్టంగా ఉన్నారో స్పష్టం చేస్తున్నాయి. జూద కార్యకలాపాలపై కూడా పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహిస్తున్న వారిపై దాడులు చేసి మొత్తం నూట డెబ్బై తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ముప్పై ఏడు కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి నాలుగు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పన్నెండు కోళ్లు, ఇరవై రెండు మోటారు సైకిళ్లు, పద్నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో చెడు నడతగలవారిగా గుర్తించిన ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మందికి కౌన్సెలింగ్ నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. నేరాల నుంచి దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ సమాజంలో బాధ్యతాయుత జీవనం గడపాలని సూచించారు. పునరావాస దిశగా కూడా పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. రెండు వేల డెబ్బై ఎనిమిది కేసులు నమోదు చేశారు. ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్న ఆరు వందల పదిహేను ప్రదేశాలను గుర్తించి శుభ్రపరిచారు. ప్రజా ప్రదేశాలను స్వచ్ఛంగా, సురక్షితంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లను ఆక్రమించి వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. వెయ్యి తొమ్మిది వందల యాభై నాలుగు మంది చిరు వ్యాపారులపై కేసులు నమోదు చేసి కోర్టుల ద్వారా జరిమానాలు విధింపజేశారు. మోటారు వాహన చట్టం కింద పది వేల ఎనిమిది వందల ఐదు ఈ చలానాలు నమోదు చేసి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మూడు వందల అరవై ఒకరు వాహనదారులను పట్టుకుని కోర్టులో హాజరుపరచగా శిక్షలు విధించబడ్డాయి. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో అధికారులు స్వయంగా పర్యటిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతున్నారు. గంజాయి, మాదకద్రవ్యాల అనర్థాలు, సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, క్రికెట్ బెట్టింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ వినియోగం, రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎంతటి వారైనా చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పి హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.

# మార్కాపురం సమీపంలో బస్సు ప్రమాదం

## - ప్రాణాలను కాపాడిన సిఐ సుబ్బారావు చొరవకు అభినందనలు




**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 01 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం, రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడిన ఘటనలో, వెంటనే స్పందించిన మార్కాపురం సిఐ సుబ్బారావు చొరవ కీలకంగా మారింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, గాయపడిన వారిని రక్షించడంలో సమయోచిత చర్యలు చేపట్టారు. ప్రమాదంలో బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు స్థానికులతో కలిసి సిఐ సుబ్బారావు స్వయంగా ముందుండి సహాయక చర్యలు నిర్వహించారు. గాయపడిన వారిని తక్షణమే సమీప ఆసుపత్రులకు తరలించడం ద్వారా ప్రాణనష్టం తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషించారు. పరిస్థితిని అంచనా వేసి అంబులెన్సులు సమీకరించడం, ట్రాఫిక్‌ను నియంత్రించడం వంటి చర్యలు వేగంగా చేపట్టడం వల్ల మరింత పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో పోలీసుల సమన్వయం, వేగవంతమైన స్పందన స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది. ముఖ్యంగా సిఐ సుబ్బారావు చూపిన నాయకత్వం, కర్తవ్య నిబద్ధతను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ బృందం సిఐ సుబ్బారావును కలుసుకుని, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడేందుకు చూపిన చొరవకు అభినందనలు తెలియజేసింది. ఇలాంటి సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌గా దొండేటి పెద్ద రామిరెడ్డి నియామకం

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 01, (ప్రజా ప్రతిభ):**



మార్కాపురం జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమాలకు మరింత దిశానిర్దేశం కల్పించే కీలక నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖకు అనుబంధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌గా దొండేటి పెద్ద రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకం జిల్లాలో ధార్మిక, ఆధ్యాత్మిక రంగాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనుందని భావిస్తున్నారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కోఆర్డినేటర్ సందిరెడ్డి కొండలరావు ద్వారా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలో ధార్మిక కార్యకలాపాలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హిందూ సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, ఆలయ పరిరక్షణ, పూజా విధానాల పునరుద్ధరణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం వంటి లక్ష్యాలతో ట్రస్ట్ నిరంతరం సేవలు అందిస్తోంది. సమాజంలో విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో ధార్మిక అవగాహన పెంపు అత్యవసరమని ట్రస్ట్ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ముఖ్యంగా యువతను చెడు అలవాట్ల నుంచి దూరం చేసి, సత్సంస్కారాల వైపు దారితీసే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన దొండేటి పెద్ద రామిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ట్రస్ట్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ లక్ష్యాలను ప్రతి గ్రామానికి చేరేలా కార్యాచరణ రూపొందిస్తానని, గ్రామాల వారీగా ధార్మిక సమావేశాలు, భజనలు, పురాణ పారాయణాలు, యువతకు సంస్కార శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ, శుభ్రత, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. పండుగలు, ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటానని తెలిపారు. గ్రామ స్థాయిలో వాలంటీర్లను నియమించి, ధార్మిక కార్యక్రమాలను విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని, విద్యార్థులకు సంస్కార బోధన, భారతీయ సంస్కృతి పరిచయం, నైతిక విలువలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలతో సమన్వయం చేస్తానని వివరించారు. సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందించేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నియామకంతో మార్కాపురం జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ధార్మిక చైతన్యం పెరుగుతుందని భావిస్తున్నారు. భక్తులకు మరింత చేరువవుతూ, సమాజంలో ఆధ్యాత్మిక విలువలు బలపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దొండేటి పెద్ద రామిరెడ్డి నియామకంపై జిల్లాలోని పలువురు ఆధ్యాత్మికవేత్తలు, పండితులు, ధార్మిక సంస్థలు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ట్రస్ట్ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో కొనసాగి, సమాజానికి మరింత మేలు చేకూరుస్తాయని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# చేనేత కార్మికులకు పెన్షన్లు పంపిణీ

## - ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ):**
నేటి నుండి చేనేతలకు 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడకాన్ని ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుందని దీని ద్వారా అనేకమంది చేనేతలకు ఎంతో ఉపయోగకరమని నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు. పలువురు చేనేత కార్మికుల నివాసాలకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. అలాగే మగ్గాలను పరిశీలించారు. ఉచిత విద్యుత్ గురించి వివరించారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ విజయంలో చేనేతలు ఎంతో సహకారం అందించారని మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు నేటి నుండి 200 లోపు యూనిట్లు ఉచితంగా ఇస్తుందని మరమగ్గాల వారికి 500 యూనిట్లు ఉచితంగా ఇస్తుందని తెలిపారు. విద్యుత్ మీటర్లు మృతి చెందిన పెద్దల పేరుతో ఉన్నాయని పలువురు చేనేతలు తెలియజేసారని విద్యుత్ అధికారులతో మాట్లాడామని, ఆ సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఎవరైనా అనారోగ్యంతో చికిత్స చేయించుకుని ఉంటే వాటి రసీదులు ఎమ్మెల్యే కార్యాలయంలో అందిస్తే సీఎం సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రముఖులు మట్టం శ్రావణి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గుండాల లీలావతి, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, నాయకులు మధిర రాజనాల, పృథ్వి రామచంద్రరావు, పడాల వెంకటరత్నం, పడాల చలపతిరావు ఇంకా పలువురు టీడీపీ నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబంపై ముస్లింలు మూకుమ్మడి దాడి



**పలమనేరు రూరల్ ఏప్రిల్ 1( ప్రజా ప్రతిభ)**
గంగవరం మండలం గంద్రాజు పల్లి పంచాయతీకి చెందిన పెద్ద ఉగిని గ్రామంలో ఓ దళిత కుటుంబం పై ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు మూ కుమ్మడిగా దాడి చేసిన సంఘటన బుధవారం గంగవరం మండలంలో ఉగిని గ్రామంలో వెలుగు చూసింది. బాధితులు మణెమ్మ, నందప్ప తెలిపిన వివరాల మేరకు ఊగిని గ్రామంలో రెండు దళిత కుటుంబాలు నివసిస్తున్నామని తెలిపారు. ఈనెల 31వ తేదీ మంగళవారం ఇంటి వద్ద నీటి కొళాయి విషయంపై ఇరువురికి చిన్న తగాదు వచ్చిందని తాము ఎదురు ప్రశ్నించినందుకు జీర్ణించుకోలేని మహమ్మద్ రఫీ, గోరీమా, తస్లీమ్ భాష, ముంతాజ్ బి, హసీనా, యాస్మిన్ షబ్బీర్, మూకుమ్మడిగా రాత్రి వేళలో తాము నిద్రిస్తున్న సమయంలో దాడి చేసి నన్ను నా భర్తను, తన ఇద్దరు కుమార్తెలను చితక భాదారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అదే గ్రామంలో నాలుగు దళిత కుటుంబాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం మాపైన దాడి చేసిన మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యుల చేసే దౌర్జన్యాలకు భయపడి శ్రీనివాసులు, సోమశేఖర్ రెండు కుటుంబాలు ఊరు నుండి ఖాళీ చేసి బయట బ్రతుకుతున్నారని గుర్తు చేశారు. వెళ్లిపోయిన వారి స్థలాలను కూడా మహమ్మద్ రఫీ వాళ్లే అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. మమ్మల్ని కూడా గ్రామం నుండి తరిమివేయాలని కుట్ర చేస్తున్నారని కంటతడి పెట్టారు. గ్రామం నుండి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి దళిత కుటుంబం పై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కురుగొండ్ల



**వెంకటగిరి రూరల్, ఏప్రిల్ 01.**
వెంకటగిరి నియోజకవర్గం, వెంకటగిరి మండలం, చింతగుంట పంచాయతీ, గుండ్లసముద్రం గ్రామములోని ఎస్టీ కాలనీ నందు టీవీఎస్ సుందరం ఫైనాన్స్ వారి సహకారంతో ఉచితంగా నిర్మించిన 25 నూతన పక్కా గృహాలను బుధవారం జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ తో కలిసి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ౹ా4 ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో టీవీఎస్ ట్రస్ట్ వారు ఈ ఇళ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. నిరుపేద ఎస్టీ కుటుంబాలను గుర్తించి, వారికి ఉచితంగా నిర్మించి ఇచ్చిన టీవీఎస్ సుందరం ఫైనాన్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. రాబోయే 2029 నాటికి నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదవాడు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ?కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు చిన్నారుల కోసం అంగన్వాడీ స్కూల్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా నూతన వస్త్రాలను పంపిణీ చేసి, వారితో కలిసి సామూహిక గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ణజమీా ఛైర్మెన్ గంగోటి నాగేశ్వరరావు , శ్రీకాళహస్తి ఆర్. డి . ఓ , నియోజకవర్గం ప్రత్యేక అధికారి , టీవీఎస్ ట్రస్ట్ ప్రతినిధులు, ఏ. యం. సి ఛైర్మన్ పునుగోటి మురుగ , మాజీ ఏ. యం. సి ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు , రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి , పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యం , మండల అధికారులు, మండల నాయకులు స్థానిక గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్టీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కర్తవ్యంలి సామాజిక పింఛన్లు పంపిణీ

**వాకాడు ఏప్రిల్ 1 ప్రజా ప్రతిభ**



. తిరుపతి జిల్లావాకాడు: నెల్లిపూడి పంచాయతీ టిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ బాబు నాయుడు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఆదేశాలు, సూచనల మేరకు ఈరోజు నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులందరికీ సకాలంలో పింఛన్లు అందేలా తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. స్వయంగా అన్ని ప్రాంతాల్లోనే పలువురికి తన చేతుల గుండా పింఛన్ నగదు పంపిణీ చేయడంతో పాటు, పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## 20 గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల

## అత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం..



**వెంకటగిరి, ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ ):**
వెంకటగిరి పట్టణం ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ తంబీరెడ్డి తనుజా శివారెడ్డి ఆధ్వర్యంలో 20 గ్రామ పంచాయితీల సర్పంచ్లు అత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో సర్పంచులందరికీ శాలువా కప్పి,షీల్డ్ ను బహుమతులను అందజేశారు. అనంతరం వారు గ్రామ సర్పంచ్లు వారి గ్రామ అభివృద్ధికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. అందరికీ ఆత్మీయ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తంబి రెడ్డి శివా రెడ్డి,20 గ్రామాల సర్పంచులు, కుటుంబ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

## ఏ. యం. సి ఛైర్మన్ మురుగ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ...

**వెంకటగిరి, ఏప్రిల్ 1(ప్రజా ప్రతిభ ):**



వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, వెంకటగిరి ఏ. యం. సి ఛైర్మన్ ఆధ్వర్యంలో పునుగొటి విశ్వనాథం (మురగ) ఆధ్వర్యంలో బుధవారం వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని, 21 వ వార్డు సచివా లయం అధికారులు సమక్షంలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారుల మురుగ స్వయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మెట్టు మహబూబ్ బాషా, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకుడు, షేక్ జిలాన్ భాయ్,, షేక్ సంద నీ భాయ్,, టిడిపి జనసేన బిజెపి నాయ కులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# వివాహిత దారుణహత్య

### - చీటీల లావాదేవీలే కారణమా?

**పెద్దపంజాణి ఏప్రిల్ 1(ప్రజాప్రతిభ).**



చిత్తూరు జిల్లాలోని పలమనేరు నియోజకవర్గ పరిధిలో వివాహిత దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర సంచలనంగా మారింది. పెద్దపంజాని మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ (సుమారు 33-35 సంవత్సరాలు) అనే మహిళను పథకం ప్రకారం హత్య చేసి, మృతదేహాన్ని అటవీ ప్రాంతంలో పడేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పెద్దపంజాని మండలం ముద్దేపల్లి గ్రామానికి చెందిన చంద్రమ్మ టైలరింగ్ వృత్తి నిర్వహిస్తూ, అదనంగా చీటీల వ్యాపారం, వడ్డీ లావాదేవీలు చేసుకుంటూ జీవనం సాగించేది. ఆమెకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. యితే భర్తతో మనస్పర్థల కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా వేరుగా నివసిస్తోంది. ఇటీవల గ్రామానికి చెందిన శంకరప్ప కుమారుడు సుబ్రహ్మణ్యం (20) వద్ద చంద్రమ్మ కొంత నగదు అప్పుగా ఇచ్చింది. ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని ఆమె ఒత్తిడి చేయడంతో, సుబ్రహ్మణ్యం పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. నిడుగుంట గ్రామంలో నగలు తీసుకురావాల్సి ఉందని నమ్మబలికి, తన ద్విచక్ర వాహనంపై ఆమెను తీసుకెళ్లాడు. మార్గమధ్యలో లింగాపురం సమీపంలో చంద్రమ్మపై దాడి చేసి గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం తన ఇద్దరు స్నేహితుల సహాయంతో మృతదేహాన్ని పలమనేరు రూరల్ మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో పడేసినట్లు విచారణలో వెల్లడైంది. హత్య అనంతరం గ్రామానికి చేరుకున్న సుబ్రహ్మణ్యం, తెలియని వ్యక్తులు తనపై దాడి చేసి చంద్రమ్మను సుమో వాహనంలో తీసుకెళ్లారని అబద్ధపు కథ చెప్పి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే చంద్రమ్మ రెండు రోజులుగా కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చంద్రమ్మ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పలమనేరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సుబ్రహ్మణ్యంతో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చీటీల లావాదేవీలు, డబ్బు వ్యవహారాలే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసును సిఐ పరశురాముడు, ఎస్సై మారెప్పలు దర్యాప్తు చేస్తున్నారు.

## పొదిలి ముత్తూట్ ఎం క్రెడిట్ ఘనత



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 1 ( ప్రజా ప్రతిభ)**
పొదిలి పట్టణంలోని ముత్తూట్ ఎం క్రెడిట్ శాఖ అద్భుతమైన ప్రగతిని సాధించి, రూ. 12 కోట్ల అవుట్‌స్టాండింగ్ వ్యాపార లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విశేష మైలురాయిని చేరుకున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఒంగోలు ముత్తూట్ ఎం క్రెడిట్ రీజనల్ మేనేజర్, పొదిలి బ్రాంచ్ మేనేజర్ కామసాని బలరామిరెడ్డి మరియు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ పొదిలి బ్రాంచ్ రూ. 12 కోట్ల మార్కును చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న బ్రాంచ్ మేనేజర్ బలరామిరెడ్డిని మరియు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఎం క్రెడిట్ సిబ్బంది మరియు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో అమరావతి

## బిల్లు ఆమోదం ఆంధ్రులకు దక్కిన గౌరవం

### - యర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు.

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 01,(ప్రజా ప్రతిభ).**



ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిగా గుర్తిస్తూ లోకసభలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఎరిక్షన బాబు స్పందించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవం. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తు పై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడింది. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం..అజరామరం. అమరావతి రాజధానిని ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలిపి ముందు తరాలకు ఒక గొప్ప రాజధానిని అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రాజధానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. లోక్ సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# గూడలిలో వీధి దీపాలు ఏర్పాటు

### - గూడలిలో చీకట్లు దూరం.హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.

### - ఎం ఎల్ ఎ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ధన్యవాదాలు.



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ):**
కోట మండలం గూడలి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల ప్రజల రెండు నెలల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గూడలి మెయిన్, దక్షిణ పాళెం, అరుంధతీయవాడ, రాజుపాళెం, కొండమిట్ట ఎస్టీ కాలనీలలో ప్రభుత్వం సుమారు 450 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినప్పటికీ, వాటికి వీధి దీపాలు అమర్చడంలో నిర్లక్ష్యం వహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి సమయాల్లో పాములు, విషపురుగుల భయంతో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్న పరిస్థితి నెలకొంది. పైగా ఏప్రిల్ 5 నుండి శ్రీ సంఘమేశ్వర స్వామి ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్న తరుణంలో, భక్తుల సౌకర్యార్థం వీధి దీపాలు లేకపోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ నాయకుడు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించి సూచించారు. ఆయన ఆదేశాలతో బుధవారం గూడలి పంచాయతీ, విద్యుత్ శాఖల సిబ్బంది సమన్వయంతో నూతన స్తంభాలకు వీధి లైట్లు బిగించడంతో గ్రామం వెలుగులతో వికసించింది. ఉత్సవాలకు ముందే చీకట్లు తొలగించినందుకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డితో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## సొంత నిధులతో రోగులకు బ్రెడ్, వాటర్ బాటిల్స్, పంపిణీ




**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 01(ప్రజా ప్రతిభ):**
నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బుధవారం రోజున కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో అలాగే ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.డి.పి.ఒ. ఎస్కె .మహబూబి చేతులమీదుగా బ్రెడ్,బిస్కెట్లు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ:- మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల యొక్క సొంత నిధులతో వెచ్చించి ప్రతి నెల ఒకటో తారీఖున గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న పేషెంట్లకు బిస్కెట్లు,వాటర్ బాటిల్స్ ప్రతి నెల క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్న కార్యక్రమం మా ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలతో ఈ ప్రోగ్రాం చేస్తున్నామని తెలియజేశారు దాదాపు 100 మంది రోగులకు బిస్కెట్లు మరియు బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.డి.పి.ఒ. ఎస్ కె.మహబూబి కి కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, సభ్యులు కసుకుర్తి కోటేశ్వరరావు, పర్వతాల రమేష,పేయ్యల రమణయ్య, పెరిమేటి చెంచయ్య, చవల సురేంద్ర, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.

# రెండ్రోజుల తర్వాత మళ్లీ కళకళలాడిన భారత స్టాక్ మార్కెట్లు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాడు భారీ లాభాలతో ముగిశాయి. గత రెండు రోజులుగా కొనసాగుతున్న నష్టాలకు బ్రేక్ పడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,186.77 పాయింట్లు లాభపడి 73,134.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 348 పాయింట్లు పెరిగి 22,679.40 వద్ద క్లోజ్ అయింది.

అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయన్న ఆశలతో మార్కెట్లు ఉదయం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. అయితే, సెషన్ చివరి గంటల్లో ఆ ఉత్సాహం కొంత తగ్గడంతో సూచీలు ఆరంభ లాభాల్లో కొంత భాగాన్ని కోల్పోయాయి. అయినప్పటికీ, చివరికి ప్లస్‌లోనే ముగియగలిగాయి. బెంచ్‌మార్క్ సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మరింత మెరుగ్గా రాణించాయి.

నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.24 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 3.24 శాతం చొప్పున పెరిగాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ అత్యధికంగా లాభపడింది. కెమికల్, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. అయితే, మార్కెట్ ట్రెండ్‌కు విరుద్ధంగా నిఫ్టీ హెల్త్‌కేర్, ఫార్మా రంగాలు నష్టాలతో ముగియడం గమనార్హం.

టెక్నికల్ అంశాలపై విశ్లేషకులు స్పందిస్తూ, నిఫ్టీ 22,500 స్థాయిని నిలబెట్టుకోకపోతే అమ్మకాల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎగువన 23,000 స్థాయి కీలక నిరోధకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మార్కెట్ల తదుపరి కదలికలు అమెరికా నుంచి వెలువడనున్న నాన్–ఫార్మ్ పేరోల్స్, నిరుద్యోగిత రేటు వంటి కీలక గణాంకాలపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# దేశమంతటా యూపీఐ సేవలకు తీవ్ర అంతరాయం..

## ఇబ్బందులు ఎదుర్కొన్న యూజర్స్




**న్యూఢిల్లీ:** దేశంలో డిజిటల్ చెల్లింపు సేవలకు బుధవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు ట్రాన్సెక్షన్‌లు సరిగా జరుగక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల్లో సమస్య ఎక్కువగా కనిపించింది. ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

ఒక్క ఎస్‌బీఐ ఖాతాదారుల నుంచే 500కు పైగా ఔటేజ్ రిపోర్టులు రాగా.. యూకో బ్యాంకుకు సంబంధించి దాదాపు 40 ఫిర్యాదులు నమోదయ్యాయి. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, జైపూర్, పుణె వంటి ప్రధాన నగరాలతోపాటు కోల్‌కతా, గువాహటి, చెన్నై నుంచి కూడా వినియోగదారులు లావాదేవీలు విఫలమయ్యాయని ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమస్యపై చాలామంది ఎక్స్ వేదికగా తమ అసహనాన్ని వ్యక్తంచేశారు. కొందరి లావాదేవీలు మధ్యలోనే ఆగిపోగా, మరికొందరి యూపీఐ యాప్‌లు పూర్తిగా లోడ్ కాలేదు.

అయితే ఈ అంతరాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన నిర్వహణ పనుల సమయాన్ని ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పొడిగించినట్లు తెలిపింది. ఈ సమయంలో యూపీఐ, ఐఎంపీఎస్, యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవల్లో అంతరాయం కలుగవచ్చని పేర్కొన్నది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు యూపీఐ లైట్, ఈ–రూపీ (సీబీడీసీ) యాప్, ఏటీఎం సేవలను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించింది.

# భారత ఉద్యోగులకు షాకిచ్చిన ఒరాకిల్..

## 12,000 మందిని తొలగింపు




**న్యూఢిల్లీ:** అమెరికాకు చెందిన టెక్ సంస్థ ఒరాకిల్ తమ భారతీయ ఉద్యోగులకు షాకిచ్చింది. దాదాపు 12,000 మందిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం లేనప్పటికీ 12,000 మంది ఉద్యోగుల్ని తొలగిస్తూ ఒరాకిల్ కార్పొరేషన్.. సిబ్బందికి మెయిల్స్ పంపినట్లు సమాచారం. అయితే, ఒరాకిల్ సంస్థ ఇండియానుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల్ని తొలగించాలని నిర్ణయించింది.

దాదాపు 30,000 మంది సిబ్బందిని తొలగించాలని నిర్ణయించినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. సిబ్బందిని తగ్గించుకోవాలనే ప్రణాళికలో భాగంగా తొలగింపుల ప్రక్రియను కంపెనీ కొనసాగిస్తోంది. అయితే, విధుల నుంచి తొలగించనున్న ఉద్యోగులకు కంపెనీ ప్రత్యేక పరిహార ప్యాకేజీని అందించనున్నట్లు తెలుస్తోంది. వాలంటరీ రెసిగ్నేషన్ ఇచ్చిన వారికి అదనపు శాలరీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ వంటివి కంపెనీ అందించనుంది. సంస్థలో ఒక ఏడాది పూర్తి చేసుకున్నవారికి 15 రోజుల వేతనం అందించనుంది. అలాగే, నోటీస్ పీరియడ్‌కు అనుగుణంగా ఒక నెల వేతనం అందుతుంది. గరిష్టంగా ఉద్యోగులకు అదనంగా రెండు నెలల వేతనం అందించనుంది.

సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ తొలగింపులు చేపట్టినట్లు ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో కంపెనీ తెలిపింది. ఒరాకిల్ సంస్థకు ఇండియాలో 30,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇతర దేశాల్లోనూ మరికొందరు ఉద్యోగుల్ని నెలలోపే తొలగించాలని నిర్ణయించింది. ఇటీవల ఓపెన్‌ఏఐ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం కారణంగా ఒరాకిల్ సంస్థ ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# రిజ్వీ అద్భుత పోరాటం...

## లక్నో చేతుల్లోంచి గెలుపును లాగేసుకున్న ఢిల్లీ



లక్నో: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. బుధవారం నాడు లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. కేవలం 26 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచిన ఢిల్లీని, యువ బ్యాటర్ సమీర్ రిజ్వీ (47 బంతుల్లో 70 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తన అసాధారణ ఇన్నింగ్స్‌తో గెలిపించాడు. ట్రిస్టన్ స్టబ్స్ (32 బంతుల్లో 39 నాటౌట్) అతనికి అండగా నిలిచాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు అజేయంగా 119 పరుగులు జోడించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.

లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో అబ్దుల్ సమద్ (36), మిచెల్ మార్ష్ (35) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో లుంగి ఎంగిడి, టి. నటరాజన్ చెరో మూడు వికెట్లతో లక్నో పతనాన్ని శాసించగా, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 142 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లభించలేదు. కేఎల్ రాహుల్ (0), నితీశ్ రాణా (15), పతుమ్ నిస్సంక (1), కెప్టెన్ అక్షర్ పటేల్ (0) స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరడంతో ఢిల్లీ 4.3 ఓవర్లలో 26 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో క్రీజులో కలిసిన సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్ అద్భుతమైన పోరాటపటిమ కనబరిచారు. లక్నో బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ముఖ్యంగా రిజ్వీ తన క్లాస్ షాట్లతో అలరించి, ఒత్తిడిలోనూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరి అద్భుత భాగస్వామ్యంతో ఢిల్లీ మరో వికెట్ నష్టపోకుండా 17.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

# ఐపీఎల్‌లో డబ్బులు రావు.. అందుకే ఆడట్లేదు: ఆడమ్ జంపా



**సిడ్నీ:** ప్రపంచంలోని అత్యుత్తమ వైట్ బాల్ స్పిన్నర్లలో ఒకడైన ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా, ఐపీఎల్ 2026 వేలానికి దూరంగా ఉండటంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన నైపుణ్యానికి ఐపీఎల్‌లో సరైన విలువ, డబ్బు లభించడం లేదని, అందుకే ఈ లీగ్‌లో ఆడటం లేదని స్పష్టం చేశాడు. ప్రస్తుతం జంపా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్నాడు.

ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ జంపా తన అసంతృప్తిని బయటపెట్టాడు. “ఈ ఏడాది నేను ఐపీఎల్ నుంచి తప్పుకున్నాను. నిజం చెప్పాలంటే, నా లాంటి నైపుణ్యం ఉన్న ఆటగాడికి ఐపీఎల్‌లో ఇతర నైపుణ్యాలు ఉన్నవారికి లభించేంత డబ్బు రాదు. ఐపీఎల్ కోసం చాలా సమయం కేటాయించాల్సి ఉంటుంది. కానీ, అందుకు తగిన ప్రతిఫలం లేనప్పుడు అంత సమయం వెచ్చించడం సరైన నిర్ణయం అని నాకు అనిపించలేదు” అని జంపా వివరించాడు.

గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జంపాను విడుదల చేయగా, అతను ఈసారి వేలం కోసం తన పేరును నమోదు చేసుకోలేదు. 2016లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌తో అరంగేట్రం చేసిన అతను, ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్లకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 22 ఐపీఎల్ మ్యాచ్‌లలో 8.37 ఎకానమీ రేటుతో 31 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఏ సీజన్‌లోనూ ఆరు కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోయాడు.

పీఎస్‌ఎల్‌లో ఆడాలన్నది చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయమని జంపా తెలిపాడు. మొదట విశ్రాంతి తీసుకోవాలని భావించినా, నెల రోజుల క్రితం పీఎస్‌ఎల్ నుంచి అవకాశం రావడంతో వెంటనే అంగీకరించానని చెప్పాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం తుది జట్టులో నలుగురు విదేశీ ఆటగాళ్లకే అవకాశం ఉంటుంది. దీంతో ఫ్రాంచైజీలు ఎక్కువగా పవర్ హిట్టర్లు, ఆల్–రౌండర్లు, ఫాస్ట్ బౌలర్ల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తాయి. స్పిన్నర్ల విషయంలో భారత్‌లో నాణ్యమైన స్థానిక ఆటగాళ్లు అందుబాటులో ఉండటంతో విదేశీ స్పిన్నర్లకు పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. జంపా వ్యాఖ్యలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు 12 లక్షల ఫైన్



**ముల్లాన్‌పూర్:** ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద ఈ సీజన్ తొలి నేరంగా పరిగణిస్తూ.. స్లో ఓవర్ రేటు కింద అయ్యర్‌కు జరిమానా విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది.

ముల్లాన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసి విజయంతో టైటిల్ వేటను మొదలెట్టింది పంజాబ్ జట్టు. గిల్ సేన నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కింగ్స్.. 19.1 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి గెలుపు బోణీ కొట్టింది. ఈ లీగ్‌లో అరంగేట్ర మ్యాచ్ ఆడిన కూపర్ కనోలి (44 బంతుల్లో 72 నాటౌట్, 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధశతకానికి తోడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37, 1 ఫోర్, 4 సిక్స్‌లు) రాణించారు. పంజాబ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్.. బ్యాటర్ల వైఫల్యంతో 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ గిల్ (27 బంతుల్లో 39, 6 ఫోర్లు), జోస్ బట్లర్ (33 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్స్) మినహా మిగిలినవారంతా తేలిపోయారు.

# భారత్–జింబాబ్వే మధ్య రెండు సిరీస్‌లు..

## షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా మరో అంతర్జాతీయ సిరీస్‌కు సిద్ధమైంది. ఈ ఏడాది జులైలో జింబాబ్వేలో పర్యటించి మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పాల్గొననుంది. ఈ మేరకు జింబాబ్వే క్రికెట్ బోర్డు ఇవాళ అధికారిక ప్రకటన విడుదల చేసింది. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జులై 23, 25, 26 తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత కాలమానం ప్రకారం అన్ని మ్యాచ్‌లు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమవుతాయి.

ఇటీవల ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్‌లోనూ ఇరు జట్లు తలపడ్డాయి. చెన్నైలో జరిగిన సూపర్–8 దశ మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. అంతకుముందు 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే కూడా టీమిండియా జింబాబ్వేలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడి 4–1 తేడాతో గెలుపొందింది. తాజా ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి బలమైన జట్లు ఉన్న గ్రూప్‌లో టాప్‌లో నిలిచి సూపర్–8కు చేరిన జింబాబ్వే, అదే జోరును సొంతగడ్డపై కొనసాగించాలని భావిస్తోంది.

ఈ సిరీస్‌పై జింబాబ్వే క్రికెట్ మేనేజింగ్ డైరెక్టర్ గివ్‌మోర్ మకోనీ మాట్లాడుతూ.. “భారత్‌తో మ్యాచ్‌లంటే ఎప్పుడూ భారీ ఆసక్తి ఉంటుంది. ప్రపంచ ఛాంపియన్లతో సొంతగడ్డపై తలపడటం మా ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశం. ప్రపంచకప్‌లో మా ప్రదర్శన ప్రోత్సాహకరంగా ఉంది. ఈ సిరీస్ ద్వారా ఆ జోరును కొనసాగించి, అంతర్జాతీయ క్రికెట్‌లో మరింత పోటీ శక్తిగా ఎదగడానికి ఇది బలమైన పునాది



వేస్తుంది” అని వివరించారు.

ఇక, వచ్చే ఏడాది ఆరంభంలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనున్నట్లు బీసీసీఐ ఇదివరకే ప్రకటించింది. 2027 జనవరిలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. కోల్‌కతా (జనవరి 3), హైదరాబాద్ (జనవరి 6), ముంబై (జనవరి 9) ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. దాదాపు 25 ఏళ్ల తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో ద్వైపాక్షిక సిరీస్ ఆడనుండటం విశేషం. చివరిసారిగా 2002 మార్చిలో జింబాబ్వే భారత్‌లో పర్యటించింది.

ఈ సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో పర్యటించడంపై మకోనీ సంతోషం వ్యక్తం చేశారు. “రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ద్వైపాక్షిక సిరీస్ కోసం భారత్‌లో పర్యటించడం ఒక చారిత్రాత్మక క్షణం. ఇది మా ఆటగాళ్లకు దక్కిన గౌరవం, విలువైన అవకాశం. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, మా జట్టుకు ఎంతో అనుభవాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం” అని తెలిపారు.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

**మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి**



**టాకీస్:** టాలీవుడ్ హీరో ఎన్టీఆర్– కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

## సెట్స్‌లో నటి పట్ల అసభ్య ప్రవర్తన

**మళయాళ దర్శకుడు రంజిత్ అరెస్ట్**



**టాకీస్:** ప్రముఖ మలయాళ దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్‌ను లైంగిక వేధింపుల ఆరోపణలపై కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక యువ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకుళం సెంట్రల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఒక సినిమా సెట్‌లో రంజిత్ తనతో అనుచితంగా ప్రవర్తించారని ఇటీవల ఓ నటి ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రాథమిక విచారణ కోసం కొచ్చికి తరలించారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడానికి ముందు, చిత్ర యూనిట్‌లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ సభ్యులు దానిని పరిశీలించి, అది తీవ్రమైన అంశంగా గుర్తించడంతో తదుపరి చర్యల కోసం కేసును కేరళ పోలీసులకు బదిలీ చేశారు. హేమ కమిటీ నివేదిక వెలువడిన తర్వాత మలయాళ సినీరంగంలో బయటపడుతున్న వరుస వేధింపుల కేసుల్లో ఇది మరొకటి కావడం గమనార్హం. గతంలోనూ రంజిత్‌పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. 2024లో బెంగాలీ నటి చేసిన వేధింపుల ఆరోపణల వల్ల ఆయన తన కేరళ చలనచిత్ర అకాడమీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.



## ఐదు భాషల్లో ఫుల్ బిజీగా ఉన్న లేడీ సూపర్ స్టార్

**టాకీస్:** నయనతార.. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసినక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలింఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. రీసెంట్ డేస్ లో నయన్ సినిమాల స్పీడ్ పెంచేసింది. తెలుగు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది ఈ చిన్నది. అలాగే మలయాళంలోనూ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలను లైనప్ చేసింది. ఇక ఇప్పుడు కన్నడ భాషలోనూ నటిస్తుంది. ఇలా ఐదు భాషల్లో నటిస్తూ యమా బిజీగా ఉంది ఈ అందాల తార.

## మళ్లీ రాణిగా రాబోతున్న కంగనా..

**త్వరలోనే 'క్వీన్ 2' షురూ!**

**టాకీస్:** బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన చిత్రం 'క్వీన్'. వికాస్ బల్ దర్శకత్వంలో 2013లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా కంగనాకు నేషనల్ అవార్డును తెచ్చిపెట్టింది. ఒక సాధారణ అమ్మాయి తన పెళ్లి రద్దయ్యాక ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లి, అక్కడ తనను తాను ఎలా ఆవిష్కరించుకుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి.

తాజాగా రాబోతున్న ఈ సీక్వెల్‌లో కంగనా రనౌత్ మరోసారి 'రాణి' పాత్రలో అలరించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగంలో రాణి ప్యారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్ వంటి యూరప్ నగరాల్లో పర్యటిస్తే, ఈ 'క్వీన్



2' చిత్రంలో ఆమె ప్రయాణం మన దేశంలోని వివిధ మెట్రో నగరాల చుట్టూ సాగనుందని బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు వికాస్ బహ్ల్ ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతున్నారు. ఈ సినిమాలో కంగనా మినహా పాత నటీనటులు ఎవరూ ఉండరని, ఎక్కువ శాతం కొత్త థియేటర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న కంగనా ఈ సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ముంబైలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఏప్రిల్ నెలాఖరు నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని, దాదాపు మూడు నెలల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా చిత్ర యూనిట్ ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నట్లు టాక్.

## 3కోట్ల ఫుట్‌ఫాల్స్ దాటేసిన ధురంధర్-2

టాకీస్: రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. వసూళ్లలోనే కాకుండా, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య (ఫుట్‌ఫాల్స్) విషయంలో కూడా ఈ సినిమా బాలీవుడ్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో 3 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను దాటేసింది. కరోనా తర్వాత ఈ ఘనత సాధించిన ఆరో హిందీ చిత్రంగా 'ధురంధర్ 2' నిలిచింది. గతంలో 'గదర్ 2', 'జవాన్', స్త్రీ 2, ఛావా, 'ధురంధర్' మొదటి భాగం మాత్రమే ఈ మార్కును చేరుకున్నాయి. ప్రస్తుతం హిందీ వెర్షన్లలో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన చిత్రంగా 'పుష్ప 2' (దాదాపు 4 కోట్లు) కొనసాగుతోంది. అయితే, 'ధురంధర్: ది రివెంజ్' హవా చూస్తుంటే.. ఫుల్ రన్ ముగిసే సమయానికి అన్ని భాషల్లో కలిపి 5 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ రెండు భాగాలు కలిపి మొత్తం 8 కోట్లకు పైగా టికెట్లు అమ్ముడవడం అనేది భారతీయ సినిమా చరిత్రలో ఒక అసాధారణమైన విజయంగా రికార్డు సృష్టించనుంది. కలెక్షన్ల పరంగా 'ధురంధర్ 2' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన 13వ రోజు కూడా ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను సాధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా రూ.1400 కోట్ల మార్కును




దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. భారతదేశంలో ఈ సినిమా ఇప్పటివరకు రూ.899 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, బుధవారం మార్నింగ్ షోలతో రూ.900 కోట్ల మైలురాయిని చేరుకుంది. రెండో వీకెండ్‌లో రూ.170 కోట్లు వసూలుచేయడంతో భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక రెండో వారాంతపు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.

## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ

టాకీస్: తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ




చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341